# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 32 ❖ Issue - 2 ❖ April 2025






Entrepreneur 45TH ANNUAL FRANCHISE 500 TOP LOW-COST 2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.

bestbrains
LEARNING CENTERS

Volume-32 Issue-2
April 2025

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy**
(India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*

**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California





మొవ్వ గ్రామంలో
పవర్ స్ప్రేయర్ల పంపిణీ
16





తానా మహాసభల
లోగో ఆవిష్కరణ
18

24వ తానా మహాసభల
సర్వసభ్య కమిటీ సమావేశం
20





తానా మహాసభలకు తెలుగు
ప్రముఖులకు ఆహ్వానం
26

వంశీ
పొలమారిన జ్ఞాపకాలు



శ్యామసుందరి
42


## ఇంకా...


Editorial ... 05

TANA President's Message ... 07

TANA Executive Committee ... 08

TANA Board of Directors ... 10

TANA Foundation ... 11

TANA Foundation Donation Form ... 12

రైతు కోసం తానా ... 14

తానా మహాసభల్లో మీ బిజినెస్ విజయవంతం ... 24

తానా సాహిత్యవేదిక ఆధ్వర్యంలో
అంతర్జాతీయ ఉగాది సమ్మేళనం ... 30

కథ
కోరికలే గుర్రాలైతే
- శారద (ఎస్. నటరాజన్) ... 36

కథ
పొగమంచు
- డా. కె.వి. రమణరావు ... 50

జ్ఞాపకాలు
ద్రావిళ్లూ! గిలకబావులూ!!
- ఎ. జగన్నాథ శర్మ ... 58

సినిమా
తమిళ 'అగ్ర' దర్శకుల పనైపోయిందా?
- జలపతి & శ్రీ అట్లూరి ... 60



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు.

ఈ కొత్త సంవత్సరం మీ అందరికీ సుఖసంతోషాలు అందివ్వాలనీ, మంచి జరగాలనీ మా ఆశా, ఆకాంక్ష.

ఏప్రిల్ 22న కాశ్మీరులోయలోని పెహల్గామ్‌లో జరిగిన అమానుషదాడి మనందర్నీ కలచివేసింది. గత రెండేళ్లుగా ఎటువంటి విద్రోహక చర్యలూ కాశ్మీరులోయలో జరగలేదు. చెదురు మదురు సంఘటనలు జరిగినా ప్రాణనష్టం కలిగిన సంఘటనలు లేవు. ఈ ఉగ్రవాద చర్యలో ప్రాణాలు కోల్పోయినవారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం.

అమెరికాకి వలస వచ్చినా, మనందరికీ మాతృదేశం పైనే ఆలోచనలన్నీ ఉంటాయి. ప్రభుత్వమూ, ప్రజలూ అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి మరలా పునరావృతమయ్యింది.

ఈసారి కూడా పత్రిక ఆలస్యంగా వచ్చింది. ఎంత ప్రణాళికాబద్ధంగా అనుకున్నా చిన్న చిన్న అవాంతరాలు తప్పడంలేదు. వచ్చే నెల నుండైనా మరీ ఇంత ఆలస్యం కాకుండా నెలలోని మొదటి రెండు వారాల్లో తీసుకు రావడానికి ప్రయత్నిస్తాం.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits







## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:**Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt



# President's Message

**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ విశ్వావసునామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు. ఈ కొత్త సంవత్సరంలో మీ అందరికీ శుభాలు చేకూరాలని మా ఆకాంక్ష.

ఏప్రిల్ నెల వచ్చిందంటే చలి నుండి బయటపడి వేసవికి చేరువవుతున్నాం అన్న ఉత్సాహం ఉంటుంది. ఈ వేసవికాలంలో సమ్మర్ క్యాంపులు, తానా పాఠశాల కార్యక్రమాలు మొదలవుతాయి. పిల్లల కోసం ప్రత్యేకంగా స్పోర్ట్స్ క్యాంపులు నిర్వహిస్తున్నాము. అలాగే తానా ఫౌండేషన్ తరఫున కూడా ఎన్నో కార్యక్రమాలకి ప్రణాళికలు చేస్తున్నాము. ఆయా కార్యక్రమ వివరాలు తానా వెబ్‌సైటులో పొందు పరుస్తాము.

ఏప్రిల్ 22న కాశ్మీరు రాష్ట్రంలోని పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి తానా తరఫున నివాళులు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా భారతీయులందర్నీ కలచివేసింది. భారత ప్రభుత్వానికి తానా తరఫున మద్దత్తు ప్రకటిస్తున్నాము.

పెహల్గామ్‌లో జరిగిన సంఘటనలలాంటివి పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని మనందరి నమ్మకం. పెహల్గామ్ సంఘటనలో గాయపడ్డ వారందరూ త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాము.

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS



**Rajesh Yarlagadda**
*Appalachian*



**Sateesh Chinta**
*Capital*



**Paramesh Devineni**
*DFW*



**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*



**Sriharsha Garikapati**
*Midwest*



**Krishna Prasad Sompally**
*New England*



**Ramakrishna Vasireddy**
*New Jersey*



**Deepika Sammeta**
*New York*



**Neelima Manne**
*North*



**Sriman N Yarlagadda**
*North Central*



**Suresh Patibandla**
*North West*



**Venkat Adusumalli**
*Northern California*



**Sivalinga Prasad Chava**
*Ohio Valley*



**Sekhar Kolla**
*Rocky Mountains*



**Madhukara B Yarlagadda**
*South East*



**Emesh Gutta**
*South Central*



**Sumanth Pusuluri**
*South West*



**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address: ______________________________ Phone: ______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**

**Treasurer**

26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము
## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతు కోసం తానా
# TARPAULINS



SCAN FOR DONATION



**PER EACH TARPAUL IN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."



**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

**Kindly use the below link to donate generously**

**https://tana.org/donation/tana/80**

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.



PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT **$100**

MASK | GLOVES, | GOGGLES | TORCH LIGHT | UMBRELLA

**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# రైతు కోసం తానా

# మొవ్వ గ్రామంలో పవర్ స్ప్రేయర్ల పంపిణీ

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో స్వరాష్ట్రాల్లోని సాటి తెలుగువారి అభ్యున్నతి కోసం చేపడుతున్న అనేక సామాజిక సేవలలో భాగంగా 'రైతు కోసం తానా' అనే కార్యక్రమం చేపట్టి గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి రైతులకు వ్యవసాయ ఉపకరణాలు అందచేస్తోంది తానా.

ఈ కార్యక్రమంలో భాగంగా మొవ్వ గ్రామానికి చెందిన యార్లగడ్డ మధు అధ్వర్యంలో యలమంచిలి అనీల్, బొడ్డు సుధాకర్, తానా అట్లాంటా ఫ్రెండ్స్ సౌజన్యంతో మొవ్వ గ్రామానికి చెందిన రైతులకు సుమారు 1,25,000 రూపాయల విలువయిన పవర్ స్ప్రేయర్‌లను స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచెయ్యటం జరిగింది.




ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వీరమాచనేని వెంకటేశ్వరప్రసాద్, మండవ కోటేశ్వరరావు, బ్రహ్మేశ్వర రావు, రత్నగిరి, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




AGRI GOLD
F-708


AGRI GOLD
F-708

# తానా మహాసభల లోగో ఆవిష్కరణ

డిట్రాయిట్‌లోని నోవైలో జరగనున్న తానా 24వ మహాసభలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని దస్‌పల్లా హోటల్‌లో సెలబ్రిటీ మీట్ పేరుతో తానా నిర్వహించిన సమావేశం విజయవంతమైంది. ఈ సమావేశంలో తానా మహాసభల లోగోను, పోస్టర్‌ను ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీనటులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తానా వయసు నా వయసు ఒకటే అని చమత్కరించారు. తన వయస్సు కాదని, సినీరంగానికి వచ్చిన వయస్సు అని వివరించారు. మరో నటుడు మురళీ మోహన్ మాట్లాడుతూ తానా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అమెరికాలో తెలుగువారికి చిరునామాగా తానా ఉన్నదని చెప్పారు. సంగీత దర్శకులు ఆర్పి పట్నాయక్ తానాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

గాయని సునీత మాట్లాడుతూ తానాతో తనది విడదీయరాని బంధం అన్నారు. మరో గాయని కౌసల్య కూడా తానా మహాసభల్లో తాను పాల్గొన్న మధురక్షణాలను గుర్తు చేశారు. హీరోయిన్ హెబ్బా పటేల్, నిర్మాత ఎస్‌కెఎన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తానా కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, బోర్డ్ సభ్యురాలు లక్ష్మీ దేవినేని, తానా కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పంట్ర, చందు గొర్రెపాటి తదితర తానా నాయకులతోపాటు శ్రేయోభిలాషులు ప్రసాద్ గారపాటి, పాతూరి నాగభూషణం, సాగర్ మారంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలోనే తానా మహాసభల పోస్టర్‌ను, తానా మహాసభల లోగోను విడుదల చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఏరోవిల్లాస్ సంస్థ స్పాన్సర్ చేసింది. మహాసభలకు మెయిన్ స్పాన్సర్‌గా ఈ సంస్థ ఉండనున్న సంగతి తెలిసిందే.






24th TANA
CONFERENCE
JULY 3RD - 5TH, 2025



# ఫార్మింగ్‌టన్ హిల్స్‌లో 24వ తానా మహాసభల సర్వసభ్య కమిటీ సమావేశం

ఫార్మింగ్టన్ హిల్స్ నగరంలో 24వ తానా సదస్సుకు సంబంధించి సర్వ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. కోర్ కమిటీలతో పాటు, మొత్తం 45కి పైగా కమిటీలు ఈ సమావేశానికి హాజరయ్యాయి. 1983-1985 సంవత్సరాలలో తానా అధ్యక్షుడిగా సేవలందించిన శ్రీ కాకరాల చంద్రశేఖరరావు సదస్సు యొక్క లోగోను ఆవిష్కరించారు. ఈ లోగో 'తర తరాల తెలుగుదనం తరలి వచ్చే యువతరం' అనే థీమ్‌ను ప్రతిబింబిస్తోంది. 20 నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య సభ్యులు ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై, థీమ్‌ను మరియు దానిని ప్రతిబింబిస్తూ రూపొందించిన లోగోను హర్షధ్వానాలతో అభినందించారు.

ఈ సమావేశంలో ప్రతి కమిటీ తన కార్యక్రమాలను, ప్రణాళికలను ప్రదర్శించింది. యువ కమిటీ తమ ప్రచారం ద్వారా అమెరికా అంతటా 10,000కు పైగా తెలుగు యువతకు చేరుకున్నట్లు తెలియజేసింది. యువ కమిటీ సభ్యత్వానికి అనేక దరఖాస్తులు అందా







యని వారు పేర్కొన్నారు. 21 ఏళ్లు పైబడిన యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'యూత్ కన్వెన్షన్'లో యువత బాంక్వెట్, యువత ప్రదర్శనలు, ఫోరమ్‌లు, యూత్ నైట్, అవుట్‌డోర్ డే వంటి కార్యక్రమాలు ఉంటాయని ప్రకటించారు. ఈ కన్వెన్షన్‌కు 1,000 మందికి పైగా యువత హాజరయ్యే అవకాశం ఉందని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది. అలాగే, 'తెలుగు ఇండియన్ ఐడల్ / తెలుగు సూపర్ సింగర్' తరహాలో అమెరికాలోనే జాతీయస్థాయి పాటల పోటీలను నిర్వహించి, రెండోతరం తెలుగు గాయకులను ప్రోత్సహించే కార్యక్రమాలను యువ కమిటీ ప్రణాళికలో పెట్టింది. అంతేకాక, సదస్సు ప్రారంభ గీతానికి సన్నాహాలు జోరుగా జరుగుతున్నాయి. క్లాసికల్, సెమి క్లాసికల్, ఫోక్ మరియు ఫిల్మీ డాన్స్ శైలితో కూడిన నృత్యనాటికలో అమెరికా నలుమూలల నుండి ప్రతిభావంతులు పాల్గొనబోతున్నారు. ఈ ప్రారంభ నాటికను రెండోతరం యువ ప్రతిభావంతులు సమన్వయం చేస్తున్నారు.

ఇటీవల తానా కోర్ కమిటీ సభ్యులు రెండు తెలుగు రాష్ట్రాలకు వెళ్లి, ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులను ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'కర్టన్ రైజర్' కార్యక్రమం తానా 24వ



సదస్సుపై భారీ అంచనాలను పెంచింది. ఈ సర్వ కమిటీ సమావేశంలో వివిధ కమిటీలు తమ పురోగతిని నివేదించాయి. ఈ సానుకూల వాతావరణంలో తానా టీమ్, అమెరికా మరియు భారత్ నుండి ప్రముఖ కళాకారులతో కూడిన స్టార్ ప్రోగ్రామ్‌ను ఏప్రిల్ చివరి నాటికి ప్రకటించనున్నట్లు తెలియజేసింది. కమిటీ

సభ్యుల నమోదు కోసం ప్రత్యేక డిస్కౌంట్ ధరలను మంగళవారం, ఏప్రిల్ 9 వరకు పొడిగించినట్లు కోర్ కమిటీ ప్రకటించింది. ఆర్థిక కమిటీ పారదర్శకతను, బాధ్యతాయుత విధానాలను ప్రకటించింది. మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశం చివర్లో, కోర్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరినీ ఉత్సాహంగా ముందుకు సాగాలని కోరుతూ, తానా చరిత్రలో అతిపెద్ద సదస్సు కోసం రెడీ కావాలని పిలుపునిచ్చారు. ప్రతి రెండు వారాలకో మారు కలుస్తూ తానా మహాసభల ఏర్పాట్లను పరిశీలించాలని నిర్ణయించి ఈ సమావేశాన్ని ముగించారు.










ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

## తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN**
















**Conference Team:**

**Udaya Kumar Chapalamadugu**
Coordinator

**Gangadhar Nadella**
Chairman

**Srinivas Koenru**
Co-Coordinator

**Sunil Pantra**
Director

**Kiran Duggirala**
Secretary

**Jogeswara Rao Peddiboyina**
Treasurer

**Neelima Manne**
Regional Representative-North

www.tanaconference.org

# తానా మహాసభల్లో మీ బిజినెస్ విజయవంతం

డిట్రాయిట్‌లోని నోవైలో జరగనున్న తానా 24వ మహాసభలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని దస్ పల్లా హోటల్‌లో 'ది అపర్చునిటీస్ తానా' పేరుతో మల్టిపుల్ బిజినెస్ వర్గాలతో నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది.

హైదరాబాద్‌లోనూ, ఇండియాలోనూ ఉన్న మల్టిఫుల్ బిజనెస్ వర్గాలు రియల్ ఎస్టేట్, జ్యువెల్లరీస్, బొటిక్ బిజినెస్‌వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తానా మహాసభల్లో స్టాల్స్ పెట్టడం వల్ల కలిగే లాభాలను ఈ సందర్భంగా తానా నాయకులు వివరించారు. అలాగే స్టాల్స్ పెట్టడం, ఇతర విషయాలపై బిజినెస్ వర్గాలు వెలిబుచ్చిన ప్రశ్నలను, సందేహాలను తానా నాయకులు పరిశీలించి తగిన పరిష్కారాన్ని తానా నాయకులు వారికి తెలియజేయ నున్నారు.

ఈ కార్యక్రమానికి రియల్ ఎస్టేట్ నుంచి దాదాపు ముప్పైమంది, జ్యూవెల్లరీ బిజినెస్ నుంచి పదిమంది దాకా, బొటిక్ బిజినెస్ వర్గం నుంచి దాదాపు పదిమంది హాజరయ్యారు.

తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ గంగాధర్ నాదెళ్ల, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, సతీష్ వేమన, తానా ఫౌండేషన్ ఛైర్మన్ శశికాంత్ వల్లేపల్లి, బోర్డ్ సభ్యురాలు లక్ష్మీదేవినేనితోపాటు, చందు గొర్రెపాటి, తానా శ్రేయోభిలాషులు భానుమూర్తి, సుబ్బారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఏరోవిల్లాస్ సంస్థ స్పాన్సర్ చేసింది. మహాసభలకు మెయిన్ స్పాన్సర్‌గా ఉండటానికి వాళ్లు ముందుకు రావడం పట్ల తానా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.





# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN**

# VENDOR EXHIBITS

**ENTER - EXPLORE - ENJOY THE GLOBAL MARKET**

### MAJOR CATEGORIES TO EXHIBIT:

- Precious & Semi-Precious Jewelry
- Arts & Crafts
- Boutiques & Apparel
- Real Estate & Corporate
- Non-Profit Organizations
- Electronics & Financial

### EXHIBITOR / VENDOR BENEFITS:

- Biggest Platform to Showcase Creative and Exciting Products
- Quick Access to New Markets
- 12,000 Visitors Expected
- Convenient Floor Plan
- Spacious Draped Booths



**Organizing Team:**


**Kalyan Karumanchi**
Exhibits Chair
(248) 470 3252

**Rama Krishna Veeramachaneni**
Exhibits Co-Chairs
(214) 668 2178

**Anil Kumar Chittoju**
Exhibits Co-Chairs
(313) 408 4300

# తానా మహాసభలకు తెలుగు రాష్ట్రాల ప్రముఖులను ఆహ్వానించిన తానా నాయకులు



ఉత్తర అమెరికా తెలుగుసంఘం–తానా ప్రతి రెండేళ్ల కోమారు నిర్వహించే మహాసభలు ఈసారి జూలై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలోని సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌లో జరగనున్నవి. తానా 24వ ద్వైవార్షిక మహాసభలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తానా కాన్ఫరెన్స్ నాయకులు కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ల, గిరి వల్లభనేని, ఎన్నారై గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల మొదలైనవారు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ (AP) మంత్రులు నారా లోకేశ్, పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, కింజరపు అచ్చన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్, బి.సి. జనార్ధన్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, వయ్యావుల కేశవ్, తదితర మంత్రులతోపాటు ఎంపీ సుజనాచౌదరిని, ఎమ్మెల్సీ శ్రీకాంత్, ఏబీఎన్–ఆంధ్ర జ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణలను కూడా కలిసి తానా మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.

తానా నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కలిసి ముఖ్యఅతిథిగా మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తానాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఈ మహాసభలకు వస్తానని తెలియ







జేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర రాష్ట్రమంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ తదితరలను కూడా తానా నాయకులు కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు.

అలాగే ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను, ఎంపీలను స్వయంగా కలిసి మహాసభలకు ఆహ్వానించారు. కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రామ్మోహన్ నాయుడుతో పాటు ఎంపీలు కేశినేని చిన్ని, దగ్గుబాటి పురంధేశ్వరి, సిఎం. రమేశ్, లావు కృష్ణదేవరాయ తదితరులను కలిసి, మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమెరికాలోనూ, తెలుగు రాష్ట్రాల్లోనూ తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు వివరించారు.







ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

# IMMIGRATION SEMINAR




## "Student Visa Revocation"

## Date & Time : April 16th, Wednesday @ 8:00 PM EST / 5:00 PM PST

SCAN ME TO JOIN IN ZOOM

**TOPICS TO COVER :**

* U.S. Government SEVIS Record Termination
* Visa Cancellation by the Department of State
* Knowing Your Rights When Interacted with ICE
* Alternative Strategies
* Immigration registration

## Attorney Panel



**JANETHA R KANCHERLA**
Attorney-at-Law
Law offices of Janetha R. Kancharla.



**BHANU B ILINDRA**
Attorney @ BBI Law groupl



**SWAPNA KILANI**
Senior Attorney @ Biz Legal Services

Zoom link - https://us06web.zoom.us/j/84168356602?pwd=3zDjEaxebav10gl2yzfS5qyuaDjQv0.1

Meeting ID : 841 6835 6602 | Passcode : 672851

**NAREN KODALI**
Executive Vice President

**RAJA KASUKURTHI**
Secretary

**VENKAT KOGANTI**
Joint Secretary

**TANA Executive Team**

### తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో

# అంతర్జాతీయ ఉగాది సమ్మేళనం

తానా ప్రపంచసాహిత్యవేదిక ఆధ్వర్యంలో 'నెలనెలా తెలుగువెలుగు' పేరిట ప్రతి నెల ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా శ్రీ విశ్వావసునామ ఉగాది పర్వదిన సందర్భంగా– 'రైతన్నా! మానవజాతి మనుగడకు మూలాధారం నీవేనన్నా' అనే అంశంపై ముప్పైమందికి పైగా కవులు పాల్గొన్న 78వ అంతర్జాల అంతర్జాతీయ ఉగాది కవి సమ్మేళనం కవుల స్వీయ కవితాపఠనంతో ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న 'పద్మశ్రీ పురస్కార గ్రహీత' యడ్లపల్లి వెంకటేశ్వరరావు బ్రిటిష్ కాలంనాటి ఆధునిక సేంద్రీయపద్ధతుల వరకు వ్యవసాయ పద్ధతులలో వచ్చిన మార్పులను సోదాహరణంగా వివరించారు. రైతులకు వ్యవసాయసంబంధ విజ్ఞానాన్ని అందించేందుకు 'రైతునేస్తం' మాసపత్రిక, పశు ఆరోగ్యం, సంరక్షణ కోసం 'పశునేస్తం' మాసపత్రిక, సేంద్రీయ పద్ధతుల కోసం 'ప్రకృతినేస్తం' మాసపత్రికలను, 'రైతు నేస్తం యూట్యూబ్' చానెల్ ద్వారా సమగ్ర సమాచారం అందిస్తూ నిరంతరం రైతుసేవలో నిమగ్నమై ఉన్నామని తెలియజేశారు. రైతుకు ప్రాధ్యాన్యం ఇస్తూ తానా ప్రపంచ సాహిత్యవేదిక ఇంత పెద్ద ఎత్తున కవిసమ్మేళనం నిర్వహించడం ముదాహవమని, ఈ కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు వ్రాసిన కవితలను పుస్తక రూపంలో తీసుకురావడం ఆనందంగా ఉందంటూ హర్షధ్వానాల మధ్య ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

తానా అధ్యక్షులు నిరంజన్ శృంగవరపు కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతు కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన తనకు వ్యవసాయంలో ఉన్న అన్ని కష్టాలు తెలుసునని, ప్రభుత్వాలు రైతులకు అన్ని విధాలా సహాయపడాలని, 'రైతు క్షేమమే సమాజ క్షేమం' అన్నారు.

తానా ప్రపంచసాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ వివిధ రకాల పంటల ఉత్పత్తులలో, ఎగుమతులలో భారతదేశం ముందు వరుసలో ఉన్నా రైతు మాత్రం తరతరాలగా వెనుకబడి



పోతూనే ఉన్నాడన్నారు. మహాకవి పోతన, కవి సార్వభౌమ శ్రీనాథుడులాంటి ప్రాచీన కవులు స్వయంగా వ్యవసాయం చేసిన కవి కర్షకులని, గుర్రం జాషువా, ఇనగంటి పున్నయ్య చౌదరి, దువ్వూరి రామిరెడ్డి, తుమ్మల సీతారామమూర్తిలాంటి ఆధునిక కవులు రైతులపై వ్రాసిన కవితలను చదివి వారికి ఘన నివాళులు అర్పించారు. అలాగే రైతు నేపథ్యంలో వచ్చిన పేద రైతు, 'కత్తిపట్టిన రైతు', రైతు కుటుంబం, రైతుబిడ్డ, పాడి పంటలు, రోజులు మారాయి, తోడికోడళ్లు లాంటి సినిమాలు, వాటిల్లోని పాటలు, అవి ఆనాటి సమాజంపై చూపిన ప్రభావం ఎంతైనా ఉందని, ఈ రోజుల్లో అలాంటి సినిమాలు కరువయ్యాయి అన్నారు. మన విద్యావిధానంలో సమూలమైన మార్పులు రావాలని, పసిప్రాయం నుండే పిల్లలకు అవగాహన కల్పించడానికి రైతు జీవనవిధానాన్ని పాఠ్యాంశాలలో చేర్చాలని, చట్టాలు చేసే నాయకులు కనీసం నెలకు నాలుగు రోజులు విధిగా రైతులను పంటపొలాల్లో కలిసి వారి కష్టనష్టాలు తెలుసుకుంటే, పరిస్థితులు చాలావరకు చక్కబడతాయని అభిప్రాయపడ్డారు.

ఈ కవి సమ్మేళనంలో తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలు, అమెరికా, దక్షిణాఫ్రికా దేశాల నుండి ముప్పై మందికి పైగా కవులు రైతు జీవితాన్ని బహు కోణాలలో




కవితల రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు.

తానా ప్రపంచసాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు శ్రమైక జీవన విధానం, తీరు తెన్నులపై తరచూ చర్చ జరపవలసిన అవసరం ఎంతైనా ఉందని, మన అందరికీ ఆహారం పంచే రైతన్న జీవితం విషాదగాథగా మిగలడం ఎవ్వరికీ శ్రేయస్కరం కాదన్నారు.









# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN


**Aerospace**


**Automative**


**Medical**



**Industraial Automation**

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335

**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

July 3rd - 5th, 2025

VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE, NOVI, MICHIGAN

## 2ND GEN TELUGU YOUTH SHARE YOUR STORY!







**No matter what you do or where you grew up – your Telugu roots make you unique. Now's your chance to tell the world what that means to YOU.**

### TELL IT YOUR WAY:

- 📝 Write in English or Telugu
- 🎥 Or Submit a Video or Voice Recording
- 🖼️ Include Your Photo + a- Brief Bio + One-Paragraph Synopsis

### TOP 3 STORIES WILL:

- ▶ Be Published in our Souvenir
- ▶ Be Featured on TANA YouTube Channel

## 🏆 TOP STORY WINS $500

SPONSORED BY TANA (TELUGU ASSOCIATION OF NORTH AMERICA)

### SUBMISSION GUIDELINES:

- 🗒️ 500–1500 Words (or equivalent in video/voice)
- 📍 Must be Present in Novi, Michigan on July 4th to Participate
- 📷 Include Your Name, Photo, and a Short Description about Yourself

**Submit to: 2025TANALiterary@gmail.com** **Deadline: May 15th, 2025**

కమిటీ:

డిట్రాయిట్ తానా పండుగ పత్రిక కమిటీ అధ్యక్షులు: పిన్నమనేని శ్రీనివాస్

సహాయ అధ్యక్షులు:

నర్రా వెంకటేశ్వర రావు, కైలాస ప్రకాష్, బూదరాజు కృష్ణ మోహన్

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# 24th TANA CONFERENCE

తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం

**July 3rd - 5th, 2025**

**Venue:**
Suburban Collection Showplace,
Novi, Michigan

## ధీం-తానా

## 2025

**Dhim TANA Team:**

**Neelima Manne**
Chair

**Kusuma Akkireddy**
Co-Chair

**Subratha Gaddam**
Co-Chair

**Swapna Ellendula**
Co-Chair

**Archana Chavalla**
Co-Chair

**Manjeera Paladugu**
Co-Chair

**Conference Team:**

**Udaya Kumar Chapalamadugu**
Coordinator

**Gangadhar Nadella**
Chairman

**Srinivas Koneru**
Co-Coordinator

**Sunil Pantra**
Director

**Kiran Duggirala**
Secretary

**Jogeswara Rao Peddiboyina**
Treasurer

**Neelima Manne**
Regional Representative-North

www.tanaconference.org | www.dhimtana.tanaconference.org


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA Matrimony
DREAM IT. BELIEVE IT.
MAKE IT HAPPEN!
50% OFF
REGISTRATIONS
OFFER VALID TILL JUNE 30TH, 2025
PROMO CODE
UGADI2025
TANA Matrimony Portal
NEW BEGINNINGS IN NEW YEAR
AARTHIKA ANNE
Chair
SOHINI AYINALA
Advisor
POOLANI JASTI | LAKSHMI PALETI | LAKSHMI SURYADEVARA

కథ



# కోరికలే గుర్రాలయితే

* శారద (ఎస్. నటరాజన్)



*1945-55 మధ్యకాలంలో కథలు, నవలలు రాసిన శారద అసలు పేరు ఎస్. నటరాజన్. నాటి మదరాసు రాష్ట్రం పుదుక్కోట్టై నుంచి బ్రతుకు తెరువు కోసం వచ్చినవాడు అనతి కాలంలో తెలుగు నేర్చుకుని 1946లో ప్రపంచానికి జబ్బు చేసింది అనే తొలి కథ ప్రచురించిన అనంతరం శారద కలం పేరుతో తెలుగులో రచనలు చేయటం మొదలుపెట్టారు. అప్పటి నుండి కేవలం పదేళ్ల కాలంలో యాభై కథలు, మూడు నవలలు రాసారు. తెలుగు స్వతంత్ర పత్రికలో క్షణంలో సగం శీర్షిక నిర్వహించారు. రక్తస్పర్శ, సంస్కారహీనుడు వంటి కథలు, ఒకటి రెండు సైన్స్ ఫిక్షన్‌లాంటి కథలు పాఠకులకు గుర్తుండిపోయేవి. ఏది సత్యం, మంచీ-చెడూ, అపస్వరాలు నవలలు రాసారు.*

*తండ్రి చనిపోయినప్పుడు ప్రారంభమైన మూర్ఛ రోగంతో, ఎంతో దుర్భరమైన, వైవిధ్యభరితమైన జీవితం గడిపిన శారద 17 ఆగస్ట్ 1955లో 31 ఏళ్లకే మరణించడం విషాదం.*

1943 రాయల్ ఇండియన్ విమానశాఖలో పనిచేస్తూ పసిఫిక్ మహాసముద్రంలో ఒక విమాన ప్రమాదంలో ఎవరికీ తెలీకండా పోయాం ఇద్దరం. మేము సముద్రంలో పారాఛూట్‌లతో దిగి, చాలా దూరం ఈది, కనపడ్డ ఓ దీవికి చేరుకున్నాం. ఆ దీవి నిర్మానుష్యంగా వుంది. బహు చిన్నది. ఆ దీవిలోంచి బైటపడి నాగరక ప్రపంచాన్ని చేరుకోవాలని మేము చేసిన ప్రయత్నాలన్నీ వృథా అయినై, నాల్గువైపులా ఘోష పెట్టూన్న మహా సముద్రమయ్యే! మేము ఏ దిక్కున ఉన్నామో తెలిసినా, ఎటుపోవాలో తెలీటంలేదు. ఇక నిరాశ చేసుకుని, ఇద్దరం మిత్రులమూ, ఆ దీవిలోనే జీవితాన్ని గడపడానికి నిశ్చయించుకున్నాము. ఏదైనా ఓడ ఎప్పటికన్నా వొస్తే బైటపడవచ్చునే ఆశ మా ప్రాణాల్ని ఎప్పటికప్పుడు నిలబెడ్తూ వొచ్చింది. ఆ దీవిలో దొరికే అడవి మేకల్నీ, దుంపల్నీ తింటూ, మా పారాఛూట్‌లనే తాత్కాలికంగా డేరాలల్లే బిగించి వాడుకుంటూ, కొద్దికాలానికి గట్టి

ఇట్లా ఎన్నేళ్లు గడిచాయో తెలీదు. ఒకరోజు ఉదయం నా స్నేహితుడు తన దగ్గిర ఉన్న దూరదర్శినితో మామూలుగా సముద్రం వేపు చూస్తున్నవాడు, ఎగిరి గంతేసి, "రాజా, ఇటుచూడు. ఏదో ఒక ఓడ ఇటువేపే వొస్తోంది. మనం కాస్త సంజ్ఞ చేస్తే గుర్తించవొచ్చు," అన్నాడు చాలా ఆదుర్దాగా. అట్లాగే ఇద్దరమూ, రెండు గుడ్డల్ని జండాల్లాగా పైకి ఎగరేసి ఊపాము రెండు గంటలసేపు.

మా అదృష్టంకొద్దీ, ఆ ఓడ దీవికి ఫర్లాంగుల దూరంలో ఆగి, మావైపు చిన్న పడవ నొకదాన్ని పంపింది. నా మిత్రుడు ప్రకాశరావు దూరదర్శినితో ఆ ఓడ ఏ దేశపుదో పరీక్షిస్తూ సంతోషంతో వెర్రికేక వేసాడు.

"ఏమిటిరా అది?" అని అడిగాను వాణ్ణి.

"నువ్వే చూడు," అంటూ దూరదర్శిని నా చేతికిచ్చాడు.

అట్లానే దూరదర్శినిలో చూశాను. ఆ ఓడమీద ఇంగ్లీషులో, సంస్కృతంలో, తెలుగులో 'మాంచాల' అని పెద్ద అక్షరాల్లో ఉన్నది. ఆ పేరు కింద 'ఆంధ్రా రిపబ్లికు' అని చిన్న అక్షరాల్లో వ్రాసి వుంది. ఓడమీద కొత్తరకం జండా ఒకటి ఎగురుతోంది.

తర్వాత అరగంట కల్లా మా సరంజామాతో ఓడలో అడుగుపెట్టాం. ఓడలో వాళ్లంతా ఆంధ్రులు. చెదురుగా ఒకరిద్దరు యూరోపియన్లు, ఇద్దరు తమిళులూ, ఒక గుజరాతీవాడూ ప్రయాణం చేస్తున్నారు. ఓడలో అడుగు పెట్టిం దగ్గిరనించీ, తెలుగుదేశంలో ఉన్నట్టే ఉంది. కాసేపటికి మాకొక పెద్దమనిషి పరిచయమైనాడు. ఆయన విశాఖపట్నం హార్బర్‌లో ఏదో ఉన్నతోద్యోగిట. మేము ఆదుర్దాగా ప్రశ్నల వర్షం ప్రారంభించాం. ఆయన మా దురదృష్టం విని చాలా విచారపడ్డాడు. బహు ఆదరంగా సమాధానా లివ్వసాగాడు.

"ఇండియాకు స్వాతంత్రం వచ్చిందా?"

"ఆహా!"

'బ్రిటిష్ వాళ్లు వెళ్లిపోయారా? మన నాయకులు దేశం ఏకఖండంగా ఉండాలన్నారు గదా? ఆంధ్రారిపబ్లికు విడిగా వుంటానికి ఎట్లా అంగీకరించారు?'

"నెమ్మదిగా వినండి. మన నాయకులు స్వాతంత్ర్యం వొచ్చాక చాలరోజుల వరకు, ఆంధ్రరాష్ట్రానికే అంగీకరించారుగాదు. ఆంధ్రులు ఒప్పుకోక, చివరికి అన్ని రాష్ట్రాలూ విడిపోయి, ప్రత్యేక రిపబ్లికులైనాయి."

"అయితే జిన్నాగారి సంగతేమిటి?" ప్రకాశరావు అడిగాడు ఉత్సాహంగా.

"మరిచిపోయినాను. వాళ్లు మొదటనే విడిపోయారు, పాకిస్తాను సంపాయించుకుని."

'ఇన్ని ముక్కలుగా దేశం విడిపోతే, బలహీనం గాదూ?" నాది మొదట్నించీ ఇదే ధోరణి.

ఆఫీసర్‌గారు నవ్వాడు భావగర్భితంగా.

'పొరపాటు పడుతున్నారు. విడిపోయినంత మాత్రాన, కత్తితో నరికినట్టు ముక్కలైందనా అర్థం? ఏ రిపబ్లికు కా రిపబ్లికు బలీయమై మిత్రత్వసంధులు చేసికొని, చాలా బలమైన కేంద్రాన్ని స్థాపించుకున్నాయి. ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోనే బలమైన రాజ్యాల్లో రెండవది."

"అయితే యునైటెడ్ రిపబ్లిక్స్ ఆఫ్ ఇండియా అయిందన్న మాటా?' ఇంకా వందల ప్రశ్నలు వేశాం.

ఆయన అన్నిటికీ ఓపికగా ఒక్క జవాబే ఇచ్చాడు, "మీరు ఆంధ్రదేశంలో దిగాక అనేక ప్రశ్నలు తీరిపోతాయి," అని.

## 2

కాకినాడ హార్బరులో ఓడ దిగాం. అది కాకినాడ హార్బరని ఓడలోవాళ్లు చెప్పబట్టి తెలిసింది. పెద్ద పెద్ద మేడల్నీ, ఫ్యాక్టరీల్నీ, నవీన పద్ధతితోటి నిర్మించబడ్డ హార్బరునూ చూసేప్పటికి ఇదేనా కాకినాడ అనిపించి సంతోషంతోటి కంపించిపోయాం. మేము దిగీదిగటంతో, కష్టమ్సు వ్యవహారాలు ముగించుకుని ఊళ్లోకి బయల్దేరాం. పోతూపోతూ మా ఓడ పరిచయుణ్ణి కొన్ని వివరాలు అడిగాం.

ఆయన మా ఆదుర్దాకి నవ్వి, "మీరేమీ కంగారు పడవద్దు. మీరే సమాచారం కావాలన్నా ఊళ్లో స్టేట్ ఇన్ఫర్మేషన్ బీరో మీకు సహాయం చేస్తుంది. వెళ్లండి," అన్నాడు.

సిటీలో ఆడుగు పెట్టిందగ్గరనుంచీ మా పని కొంచెం తికమక అయినా, ప్రతి పోలీసు, మాకు చాలా సహాయం చేశాడు. మేము అడిగిన ప్రతి వివరమూ చెబుతూ, విసుక్కోకుండా దోవలు చూపాడు. మా ఆశ్చర్యానికి మేరలేదు! ఎంత మార్పు! ఇదివరకు పోలీసు అంటే 'దండన' అని అర్థం. ఇప్పుడో– ప్రజాసేవకుడు! అంతేకాదు, కాకినాడ నిండా ట్రాములు, బస్సులు. రోడ్లన్నీ, ప్రతి సందుగూడా సిమెంటుతో నిర్మించారు. ప్రతి మేడా సిమెంటు కాంక్రీటుతో, ఉక్కుతో నిర్మించారు. పదంతస్తుల్నించి, ఏభై అంతస్తులికి పెరిగిపోయాయి మేడలన్నీ. ఇద్దరు మితులమూ, ఓహో అనుకున్నాం. అయింతర్వాత, స్టేట్ బస్సులో బీరోకి వెళ్లాం.

అదొక పెద్ద ఇరవై అంతస్తుల భవనం, ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ భవనంలోనే ఉన్నాయి. ఈ భవనం పైనికూడా మేము ఓడమీద చూసిన జండా ఒకటి ఎగురుతోంది. మాకు ఆ జండా ఏమిటో తెలీక, ఇన్ఫర్మేషన్ బీరో ఆఫీసర్ని అడిగాం.

ఆయన నెమ్మదిగా శాంతంగా చిరునవ్వు నవ్వి, గర్వంగా, "అది మన తెలుగుజండా, మన రిపబ్లికు ఆమోదించిన తెలుగు పతాక," అన్నాడు.

నా మటుకు నేను, తెలుగుతనంతో, నా జండా అనే మమకారంతో ఆ పతాకం ముందు మోకరిల్లాను. నా పూర్వుల్ని, నా ఆప్తుల్ని, నా గత వేలయేండ్ల చరిత్రనీ కళ్ల ముందు చూసినట్టయి, కళ్ల వెంట నీళ్లు తిరిగాయి. ప్రకాశరావు కూడా మమకారంతోటి, తెలుగుతనంతోటీ కంపించిపోవటం చూశాను.

ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మా చరిత్రంతా విని, "ఇప్పుడు మీకే భోగట్టా కావాలో చెప్పండి. సాధ్యమైనంత వరకు మీకు సాయపడగలను," అన్నాడు.

"తెనాల్లో మా నాన్నా అన్నయ్యా వాళ్లూ ఉండాలి. ఇప్పుడు వాళ్లున్నారోలేదో, ఉంటే ఎక్కడ ఉన్నారో కాస్త చెప్పండి కనుక్కుని," అని అడిగాను.

ప్రకాశరావు, "మావాళ్లు బెజవాడలో వుండాలి. వాళ్ల సంగతి కావాలండీ," అని అడిగాడు.

ఆఫీసర్గారు ఒకక్షణం ఆలోచించి, మా దగ్గర మా వాళ్ల పేర్లూ అవీ అడిగి తీసుకుని, "మీరు ఇక్కడే వుండండి. తెనాలికీ, విజయవాడకి ఫోన్ చేసి కనుక్కుంటాను. మీవాళ్లుంటే, అక్కడ ఇన్ఫర్మేషన్ ఆఫీసులకి



పిలిపిస్తాను. మీరే సరాసరి మాట్లాడుకోవచ్చు," అని లోపలి గదిలోకి వెళ్లాడు. మేము, ఆయన వొచ్చేవరకూ, గదిలో పరిచిన రత్నకంబళం ఖరీదూ, గోడలకు వేళ్లాడు తున్న విలువైన సిల్కు తెరల ఖరీదులూ అంచనా వేస్తూ కూర్చున్నాం.

అరగంటకల్లా ఆయన వొచ్చాడు. రావటంతోటే నావైపు తిరిగి, "మీ వాళ్లు తెనాలిలోనే ఉన్నారండి. మీ నాన్నగారు కాలం చేశారట. మీ అన్నయ్యగారున్నారు, వారితో పదినిమిషాల్లో మాట్లాడవచ్చు ఫోనులో," అనేసి, ప్రకాశరావు వైపు తిరిగి, "మీ తమ్ముళ్లిద్దరూ, చెల్లెలూ, ఆమె భర్తా విశాఖపట్నంలో ఉన్నారట. మీ పెద్ద తమ్ముణ్ణి మీతో మాట్లాడ్డానికి పిలిపిస్తున్నాను ఫోనులో," అన్నాడు.

మాకు ఇదంతా నిజమో, కలో బోధపడలేదు. ఇంత కొద్ది వ్యవధిలో ఇన్ని సంగతులు ఎట్లా తెలిశాయా అని నా నరాలు ఆశ్చర్యంతో కొంకర్లు పోతున్నాయి. ఇదివరకు యూరోపులో, అమెరికాలో ఇట్లాంటి సౌకర్యాలుండేవని వినేవాణ్ణి. పదినిమిషాలకల్లా లోపల గదిలోకి వెళ్లాం. ఆ గదంతా నాకేమీ అర్థంకాని యంత్రనిర్మితంగా ఉంది. ఆఫీసర్‌గారు మా ఇద్దర్నీ రెండు ఫోనుల దగ్గిరకి తీసుకెళ్లి కూర్చోపెట్టి ప్రకాశరావు చాత, 'విశాఖ 023' నెంబర్ దయల్ చేయించి, నా చాత 'తెనాలి 023' దయల్ చేయించాడు. రిసీవర్ చేతికి తీసుకున్నాను. నా కెదురుగుండా రేడియోవంటి ఒక యంత్రం ఉన్నది. దాని పై భాగంలో ఉన్న అద్దపు తెరమీద, మా అన్నయ్య రూపం కనపడ్డది. ఆ క్షణంలోనే నా చెవులో, "హలో రాజా ఎప్పుడొచ్చావు, ఎక్కడ ఉన్నావు..." అంటున్నాడు మా అన్నయ్య. ఇది టెలివిజన్ కాబోలుననుకుంటూ, "నేనే నన్నాయి," అన్నాను. తర్వాత రెండు నిమిషాలు నోటమాట పెగల్లేదు.

## 3

మరుసటిరోజు ఉదయం 8 గంటలకల్లా ఆంధ్రా రిపబ్లికన్ 'ఎయిర్' సర్వీసు విమానాల్లో నేను ఇటు తెనాలికీ, ప్రకాశరావు అటు విశాఖపట్నానికీ బయల్దేరాం, మళ్లీ కలుసుకుందామని సెలవు తీసుకుని. ముప్పావు గంట ప్రయాణం తర్వాత దుగ్గిరాల విమానాశ్రయంలో దిగాను. అన్నయ్యా, ఆయన కొడుకులిద్దరూ విమానాశ్రయానికివొచ్చారు నన్ను తీసుకువెళ్లడానికి. అందరం మా అన్నయ్య వొచ్చిన చిన్న కారులో బయల్దేరాం. దారిలోనే ప్రారంభించాను నా సందేహాలడిగేందుకు.

'తెనాలి ఇదేనా?" నా మొదటి ప్రశ్న అది.

"అవును, ఇటు దుగ్గిరాల వరకూ, అంతా కలిసిపోయింది రాజా," అన్నాడు అన్నయ్య.

"ఈ కారు ఎవరిది అన్నాయి?" అని అడిగాను. ఓ ప్లీడరు గుమాస్తా కారు ఎట్లా కొనగలడని.

"నాదే రాజా!" అన్నయ్య గర్వంగా అన్నాడు.

"చాలా ఖరీదుకదూ?" ఆశ్చర్యంగా కనుక్కున్నాను.

"ఎబ్బే, 300 రూపాయలు పెద్ద ఖరీదు," నవ్వాడు అన్నయ్య.

"నిజమా?"

ఇంతలోనే కారు ఆగింది. ఇంట్లోకి అడుగు పెట్టాను. ఎంత మార్పు! వెనక ఓ పూరింట్లో ఉండేవాళ్లం. ఇప్పుడు ఒక మేడలో, అన్ని ఆధునిక సౌకర్యాలతోటీ, ఓ చిన్నసైజు జమీందారల్లే ఉన్నాడు అన్నయ్య.

ఆ రాత్రి భోజనాలయాక, మేడమీద కూర్చుని మా అన్నయ్యతో బాతాఖానీ ప్రారంభించాను.

"అయితే అన్నాయి, ఇంత మార్పూ, ఇంత సంపదా, ఆంధ్రదేశానికి ఎట్లా సంభవమైంది?"

"నువ్వు పిచ్చివాడివిరా, నీకు 1913 మనస్తత్వం పోలేదు ఇంకా."

"అదిసరే నన్నాయి, ఇంతకీ ఏం జరిగిందో చెప్పు."

"అన్ని రాష్ట్రాలూ, ప్రత్యేక రిపబ్లికులుగా విడిపోగానే దేని సంపదని అది అభివృద్ధి పర్చుకోసాగింది. అట్లాగే తెలుగుదేశమూనూ. మొట్టమొదట అదివరకు బుట్టదాఖలైన ప్రాజెక్టుల ప్లానులన్నిట్నీ బయటికి తీసి నిర్మించటానికి పూనుకున్నారు."

"ఎవరు?"

"అధికారంలో ఉన్న కాంగ్రెసు నాయకులే."

'ప్రాజెక్టుల నిర్మాణానికి బోలెడు డబ్బు కావాలిగదా, ఎట్లా? కేంద్రంవారు ఇచ్చారా?"

"డబ్బుకేం? ఆంధ్రులకి డబ్బులేకనా, కేంద్రం వారి చేందుకు? ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకుంటూ, ఆంధ్ర

రిపబ్లికు ప్రభుత్వం, ప్రజలకి విజ్ఞప్తి చేసింది, ప్రతి తెలుగు వాడూ కొంత ఇవ్వాలని, మూడోరోజుకల్లా బోలెడు తెలుగు రూపాయలు పోగైనాయి.”

“ఎన్ని ప్రాజెక్టులు కట్టారు?”

‘మూడు పంచవర్ష ప్రణాళికల్లో, రామపాదసాగరం ప్రాజెక్టు, ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులూ తయారైనాయి. దీంతో దేశంలో అదనంగా, వెనక బంజరుగా పడివున్న పాతిక లక్షల ఎకరాల భూమి పచ్చని పొలాలైంది. ఇదే కాకుండా, ఎక్కడెక్కడ ఏమేం గనులున్నాయో వెతికి తవ్వ సాగారు. ప్రాజెక్టుల్లో తయారయ్యే విద్యుచ్ఛక్తితో ఆంధ్ర భూమి యావత్తూ, ప్రతి పల్లెటూరు దీపాలమయమైంది. ప్రసిద్ధమైన కర్మాగారాలు వెలిశాయి. పొలాలన్నీ ట్రాక్టర్లతో నిండాయి.”

“అయితే ఏ అమెరికాలాగో, ఫ్రాన్సులాగో తయారైందంటావు. భారీయంత్రాలు ఎట్లా వొచ్చినాయి?”

“మొదట విదేశాలనించే తెప్పించారు. ఇప్పుడు అన్నీ ఇక్క డ తయారవుతున్నాయి.

“మన విజయవాడ ఇప్పుడు ప్రపంచ పారిశ్రామిక నగరాల్లో ఒకటి; పెద్దనగరాల్లో మూడోదీను!”

‘మరి బొగ్గు, పెట్రోలు ఎట్లా?”

‘రైళ్లన్నీ చవకగా వొచ్చే విద్యుచ్ఛక్తితో వస్తున్నాయి. సింగ్‌రేణి బొగ్గు గనులనించి పుష్కలంగా బొగ్గు లభిస్తోంది. పెట్రోలూ, తరుగుబొగ్గూ విదేశాలనించి వొస్తాయి.”

“‘సొంత సైన్యం కూడా ఉందా తెలుగు రిపబ్లికుకి?”

“ఉంది. సుప్రసిద్ధమైన నావికాబలం, వైమానిక బలం, అన్నిరకాలైన మిలిటరీబలాలూ ఉన్నాయి మనకి. వీటన్నిటికి తోడు, ఇతర రిపబ్లికులతోటి మైత్రి ఒక అభేద్యమైన బలం.

“అయితే అన్నాయి, ఇదివరకు హిందీ దేశ భాష కావాలనేవారు గదా, హిందీ ఏమన్నా నిర్బంధమా?”

“ఏమీలేదు. మన విజయవాడ, రాజమహేంద్ర వరం, నెల్లూరు, కాకినాడ, రాయలసీమ, విశ్వవిద్యాలయాల్లోనూ, ఇతర కళాశాలల్లోనూ, ప్రపంచ భాషలన్నీ నేర్చుకోవచ్చు; తెలుగు ఒక్కటే తప్పని సరిగా రావాలి. నిజం చెప్పాల్సివొస్తే వెనక, ప్రపంచానికి ఫ్రెంచి సాహిత్యం ఎంత గొప్పగా వుండేదో, ఇవ్వాళ తెలుగు సాహిత్యం ప్రపంచానికి అంత గొప్పదైంది.”

“అంతా సరేగాని, ఇంత మార్పురావటానికి, అదివరకు కన్న ఇప్పుడున్న అవకాశాలేంటంటావు?”




“ఏముంది రాజా! విదేశీ క్షవరం ఒదిలినా, ఉత్తరాది క్షవరం ఉన్నన్నాళ్లూ అంధ్రజాతి ఒకటి ఉన్నదన్న సంగతే ప్రపంచానికి తెలిసింది కాదు; ఆంధ్రజాతి విడిపోయి, తన కాళ్లమీద తాను నిలబడి, తన సంపదని అభివృద్ధిచేసుకోనారంభించగానే ప్రపంచమే విస్తుపోయింది. ఆంధ్రదేశం ఒకప్పుడు కరువులతో మాడింది; కేంద్రంవారు దయదలిస్తే కాసిని గోధుమలు వొచ్చేవి; ఇప్పుడో? తెలుగుగడ్డనించి, తెలుగువారు తమకుపోను మిగిలిన బియ్యం, గోధుమలు ఇతరదేశాలకి సప్లై చేస్తున్నారు.

“ఇంతకీ, తన కాళ్ల మీద తాను నిలబడి ఇంత సిరిసంపన్నమైందంటావు?”

“సరిగ్గా అదే.”

*7 జూన్ 1949, తెలుగు స్వతంత్ర*

www.techinsuranceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE




# PROTECT THE THINGS THAT MATTER MOST!

**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664






మళ్లీ ప్రాయూషిక జ్ఞాపకాలు

# శ్యామసుందరి

వాళ్లూళ్లో సైకిలేసుకుని పక్కనే వున్న శ్రీకాకుళం వచ్చిన మనోహరం, లైబ్రరీలోకెళ్లి జాలిలేని జాబిలి నవల తీసుకున్నాకా బయటికొచ్చేడు.

మళ్లీ సైకిలెక్కి ఆ అగ్నిహోత్రంవారి సందులో అటూఇటూ చూస్తా తొక్కుకుంటా, ఆంజనేయ స్వామి బజార్లోంచి వంతెన మీదకొచ్చేకా స్టాండేసి ఆ రెయిలింగ్ మీద కూర్చుని చేతిలో పుస్తకం తిరగెయ్యబోతా చుట్టూ చూసేడు.

పక్క కరకట్ట దిగువలో కృష్ణానది, ఇంకో పక్క శ్రీకాకుళం అగ్రహారం. మధ్య గుళ్లల్లోంచి గంటల శబ్దాలూ. తను కూర్చున్న ఆ వంతెన కిందున్న వెడల్పాటి కరువు కాలవలో వస్తాపోతా వున్న పడవలూ...

ఆ సాయంకాలం వాతావరణం మాగొప్పగా అనిపించిన మనోహరానికి మొన్న కొడాలి లక్ష్మీ టాకీస్‌లో చూసిన సినేమాలో పూవు వలె విరబూయవలె... పాట గుర్తుకొస్తుంది.

బెజవాడవేపు నించొస్తున్న పాసింజరు లాంచీ రేవులో ఆగేటప్పటికి తల కిందికొంచేదు.

దిగుతున్న జనాల్లో బట్టలు కుక్కిన నారసంచీ పట్టుకుని దిగుతున్న ఆ అమ్మాయి సన్నగా, తెల్లగా మెరుపు తీగ అంటారే అచ్చం అలాగుంది. నల్లటి పరికిణీ జాకెట్టు, వైలెట్ కలర్ శిల్కు వోణి, రెండు జడలూ, ఎర్రటి గాజులూ... నడుస్తుంటే నడుం కనిపించటం లేదు.

రేవులోంచి పైకెక్కి ఎడంపక్కకి తిరిగేసి వంతెనెక్కేకా తన ముందునించే నడిచెల్లి కిందున్న వూళ్లోకి దిగి పోతుంది.

అలా వెళ్తున్నా తీగ కాసరనేని కృష్ణహరిగారి భవనం పక్కనున్న దూళిపూడి నారాయణగారింట్లో కెళ్లిందోలేదో, ఎప్పుడొచ్చేవంటా లోపల్నుంచి నవ్వులూ కేకలూనూ.

❋

టెన్త్ క్లాసు ఎగ్జామ్సు రాసేసిన మనోహరానికిప్పుడు వేసవి శలవలు. పక్కనే వున్న వాళ్లూరైన 'పాపవినాశనం' నించి సాయంత్రంపూట సైకిలేసుకుని ఈ శ్రీకాకుళం వచ్చేసి బాగా చీకటిపడింతర్వాత తిరిగెళ్లిపోతున్నాడు.

అలా వెళ్లొస్తున్నా మనోహరం, ఆవేళ సాయంత్రం ఆ కాకుళేశ్వరస్వామి గుళ్లో మళ్లీ చూసేడా మెరుపుతీగని.

తలొంచుకుని తన ముందునించే వెళ్లిపోతున్న ఆ తీగ జడలోంచి ఆ జుట్టు వాసనతో కలగలిసి మెత్తగా నలిగిన జాజిపూల వాసన.

ఆ వూరి జనానికి వైద్యం చేసే అగ్నిహోత్రం కృష్ణమాచార్యులుగారబ్బాయి మాధవుడు క్లాసుమేటే గాకుండా క్లోజు ఫ్రెండీ మనోహరానికి.

కృష్ణ ఒడ్డుమీద కల్సినప్పుడు ఆ తీగ విషయం చెపితే, "ఆ దూళిపూడి నారాయణ మరదలా కుమారి. గుంటూరుకి తెనాలికీ మధ్యన్న తుమ్మపూడి వాళ్లూరు. చాలా గమ్మత్తైన పేరు తెల్సా?" అన్నాడు మాధవుడు.

"ఏంటో?"

"శ్యామసుందరి... బావుంది. కదా?"

"బాగుంది... బాగుంది," అంటా, ఇంకా ఆ సుందరి గురించడిగితే ఇంతకిమించేం తెలీదన్నాడాడు.

ఇంకోరోజు మధ్యాహ్నం సైకిలు తొక్కుకుంటా పంచాయితీ బజార్లోంచెళ్తుంటే రైతు సంఘం నాయకు



*శ్రీకాకుళం నుంచి కృష్ణానదిలోకి వెళ్లే దారి*

రాలైన సనకా నర్సమ్మగారు జనంతో పాటొస్తుంది. వాళ్లని తప్పించుకుంటా నడుస్తున్న శ్యామసుందరి గులాబీ రంగు వోణీ, తెల్లటి పరికిణీ జాకెట్లో భళేగుందనిపించింది.

*

కొడాలి లక్ష్మీ హాల్లోకి సప్తస్వరాలు సినేమా వచ్చింది.

మాధవుడి దగ్గర కెళ్లిన మనోహరం, "ఆ సినేమా డైరెక్టరు వేదాంతం రాఘవయ్య. ఇంతకుముందు నాగేశ్వర్రావు దేవదాసు ఈయనే డైరెక్షను చేసేడు తెల్సా?" అన్నాడు.

"అదంతా నాకు తెలీదుగానీ ఆ సినేమాలో హీరోయిను రాజశ్రీ అంటే నాకు చాలా ఇష్టం," అన్నాడు మాధవుడు.

"మరైతే ఎప్పుడెళ్దాం?"

"మొదటి ఆట కెళ్లిపోదామా. నువ్వు మీ వూరెళ్లి తొందరగా తినేసొచ్చెయ్," అంటా తరిమేటప్పటికి అలా వెళ్లిన మనోహరం ఇలాగొచ్చేసేడు.

హాల్లో జనమెవరూ లేరు. 'ఎందుకొచ్చేంరా బాబూ,' అనుకుంటుండగా ఇంటర్వెల్లో కరణం రాజేశ్వర్రావుగారి మేనకోడల్తోపాటు చీకట్లో కనిపించిన బేటరీ లైటులా మెర్సిపోతా కనిపించిందా శ్యామసుందరి.

తను చూస్తున్నాడుగానీ, తనని చూడ్డంలేదా మనిషి.

సినిమా అయిపోయేకా ఎక్కడా కనపడని ఆ సుందరి కోసం, ఈ మనోహరం కళ్లు తెగ వెతుకుతుంటే, "ఇవ్వేళ డబ్బులు దండగరా... మొన్నొచ్చిన ఎన్టీవోడి అగ్గివీరుడెంత బాగుందనీ," అంటా ఆ మాధవుడు విసుక్కుంటుంటే గూడుకి రెండు పక్కలా వెలిగించిన కిర్సనాయిలు దీపాల్తో కళకళ్లాడిపోతున్న ఆ జట్కా బండి లోకి ఎగిరి దూకి మరీ కూర్చుంటా కనిపించిందా శ్యామ సుందరి.

*

ఆవేళ కృష్ణహరిగారింటి ముందునించెళ్తుంటే, "అన్నయ్యా," అంటా వచ్చినా పదేళ్ల కుర్రోడు ఆ అక్క ఈ ఉత్తరం నీకిమ్మందంటా ఇచ్చేడు.

మనసంతా జిల్లుమంది. జన్మలో ఎప్పుడూ ఎరగని థ్రిల్లు. పక్కనించెళ్తున్న దేవుడి పల్లకీలో తనూ ఆ సుందరీ కూర్చున్నట్టూ, వెన్నెల రాత్రప్పుడు లాంచీ కరువు కాలవలో వెళ్తుంటే అవనిగెడ్డదాకా తనతో ప్రయాణం చేసినట్టూ, బోల్డన్ని కలలు.

ఏం రాసిందో అనుకుంటా ఆ కవరు విప్ప బోతుంటే, "అయ్యయ్యో చింపకండీ," అంటా అరుపు.

తల తిప్పి చూసేడు.

వాళ్లింటి గుమ్మం దగ్గర నిలబడ్డ ఆ శ్యామసుందరి, "ఆ ఉత్తరం కొంచెం పోస్ట్‌డబ్బాలో వెయ్యరా?... అంగల కుదురులో వున్న మా ఆఖరి అక్కయ్యకి రాసేను."

డల్లయిపోయేడు మనోహరం.

"మీకిబ్బందయితే వద్దులే."

"పర్లేదు... పర్లేదు... పోస్టాఫీసు ఈ సందులోనే."

*

అప్పుడే రేవులోకొచ్చిన ఉప్పు పడవ తాడు చివర్ని రాటకి కట్టేస్తున్నారా పడవోళ్లు. మణి హోటల్లోంచి పకోడీల పొట్లం పట్టుకునెళ్తున్నాడా కుంటికాలు కుర్రోడు. పొట్టి నిక్కరేసుకున్న ఆంజనేలుగాడు, వాళ్లింట్లో చేసిన యజ్ఞం తాలూకు నిర్మాల్యాన్ని కృష్ణలో కలపడానికి మోసుకెళ్తున్నాడు.

అదోరకం మనసుతో నడుస్తున్న మనోహరానికి ఆ కృష్ణరేవు ఒడ్డునున్న ఆ పెద్ద చింతచెట్టు చీకటి నీడలో నిలబడ్డ శ్యామసుందరి పిలుస్తున్నట్టనిపించి అటెళ్లేడు.

"రమ్మంటా సైగలు చేస్తుంటే చూడరేంటీ?" అంది.

ఏం చెప్పాలో తెలీని ఎదవలాగ నవ్వేడు.

మొన్నామధ్య రేవులో లాంచీ దిగి తన ముందునిం చెళ్తున్నప్పుడు మొట్టమొదటిసారి చూసిందంట.

'అవునా!!!' అనుకుంటా ఆశ్చర్యపోయేడు.

కాకుళేశ్వరస్వామి గుళ్లోంచొస్తున్నప్పుడు మళ్లీ చూసిందంట. నర్సమ్మ ఊరేగింపు జనం పక్కనించీ, వంతెన దిగువలో సుబ్బయ్య హోటలు దగ్గరా, వాళ్ల మంగతాయి పిన్నిగారింటి ముందూ, కొడాలి సినేమా హాల్లోనూ తనని చూసినా సుందరి, ఆట అయిపోయేకా జట్కాబండి ఎక్కుతా కనపడతాడేమోనని తెగ వెతికిం దంట.

అందమైన ఆ శ్యామసుందరలాగ చెప్పుకుంటా పోతుంటే తెగ విస్తుపోతున్నా మనోహరం, 'కనపడరుగానీ

ఈ ఆడోళ్లింత ఇదిగా చూస్తారా? ఏదేదో చూసేసేం, అనేసుకుంటారు మగోళ్లు. కానీ, వాళ్లకన్నా ఎన్నెన్నో రెట్లన్న మాట ఈ ఆడోళ్లు!!!' అనుకున్నాడు.

అంతే.

ఆ తర్వాత ఎవరూ చూడని ఆ కృష్ణ ఒడ్డుమీదా, కరకట్ట దిగువలో వున్న అరిటితోటల్లోనూ తెలుగు రావు పాలెం వూరి శివార్లోనూ, గొల్లపాలెం గుళ్లోనూ కలుస్తానే వుందా శ్యామసుందరి.

చీకటి ముసురుకుంటున్న దీపాలవేళప్పుడు అందమైన ఆ కృష్ణానదిలోంచొస్తున్న పడవని చూస్తా, “ఒక మాట చెప్పనా?” అంది.

“ఎప్పుడూ నువ్వేగదా చెప్తున్నావు... నన్నెక్కడ మాటాడనిస్తున్నావూ?”

నవ్వేసిన శ్యామసుందరి, “ఇది చాలా ముఖ్యమైన విషయం,” అంది.

“అవునా?” అన్నాడు.

“అవును,” అంటా చెప్పడం మొదలెట్టింది... “నా జీవితంలో మొట్టమొదటిసారిలాగ చూస్తున్న నిన్ను నా సొంతమనుకుంటున్నాను. ఇంక నువ్వు నాకే సొంతం. ఈ జన్మలో ఇంకో ఆడమనిషికేసి నువ్వు కన్నెత్తి చూడ కూడదు. పన్నెత్తి పలకరించకూడదు. సరేనా?” అంటుంటే ఆ సుందరి గొంతు మారిపోతుంది. ఇష్టంలో వున్న తీవ్రత అంత బలమైందన్నమాట అనిపించింది. నికార్సయిన ఆడమనిషి మగాడ్ని ఇష్టపడ్డం మొదలెడితే అందులో ఎంత శక్తి ఉంటదో అర్థమైన మనోహరం మాట పడిపోయింది.

కాలుతున్నప్పుడు మధ్య మధ్యలో వెలుగుతా పూలు రాల్చే మతాబాలాగ నవ్వుతుంది శ్యామసుందరి. నీళ్లెట్టి కొబ్బరి చీపురుతో కడిగిన గచ్చు అరుగులాంటి అందమైన ముఖం గల శ్యామసుందరి.

*

ఎరుపు, నలుపు, నీలంలాంటి ముదురు రంగు చీరలు కట్టుకున్న ఆడకూలీలు ముంతలు పట్టుకుని పచ్చటి అరిటితోట పక్కనించెళ్లిపోతుంటే వాళ్లతోపాటు శ్యామసుందరి.

బ్రాహ్మల మామ్మగారికి గుండు గియ్యడానికెళ్తున్న మంగలి చంద్రావు పక్కనే నవ్వుతా శ్యామసుందరి.

కొల్లిపర రామారావు గారింటెనకాల ఎత్తైన గడ్డి మేటుకి వేసున్న నిచ్చెన మీంచెక్కుతున్న శ్యామసుందరి.

రేవులో స్నానం చేసిన తడిబట్టల్తో పోస్ట్‌మేష్టరు సుశీలకుమారిగారమ్మాయితో పాటు నడుస్తున్న శ్యామ సుందరి.

ఇలాగ ఎక్కడబడితే అక్కడా శ్యామసుందరే కనబడ్తుంటే అది కలో నిజమో అర్థం గాకుండాపోతుంది.

పగలంతా లైబ్రరీకెళ్లి తెచ్చుకున్న కొమ్మూరి వేణు గోపాల్రావు నవలలు చదూతున్నాడు. సాయంత్రాలు శ్యామసుందరితో గడుపుతున్నాడు.

బాగుంది... మనసంతా మనోహరంగా వుంది. మరి ముందు ముందేం జరుగుతుందో అర్థంగాకుండా వుంది.

*

ఇంతకు ముందెప్పుడూ కనపడలేదు ఆ అమ్మాయి. కృష్ణహరిగారింట్లోంచొచ్చినా అమ్మాయి వెళ్తున్న మనో హరాన్నాపి “మా అమ్మగారికి జ్వరం బాగా పెరిగి పోయింది. కొంచెం జట్కా బండిని పిల్చుకొస్తారాండీ?” అంది.

వెళ్లి తీసుకొచ్చినా జట్కాలో మనోహరం సాయంతో ఆ జ్వరం మనిషినెక్కించినా అమ్మాయి, “మేం ఈ ఊరికి కొత్త. ఎవరన్నా డాక్టర్ దగ్గరకి తీసుకెళ్లరా?” అంటుంటే జాలేసిన మనోహరం నాటువైద్యం చేసే కృష్ణమాచార్యులు గారింటికి పోనిమన్నాడు ఆ జట్కా మస్తాన్ని.

బండి వెళ్తుంటే, “మాది పెద్దాపురం. చుట్టం చూపు కొచ్చాం. తీరాజూస్తే మా కృష్ణత్తయ్యా వాళ్లూ బందరెళ్లేరు. ఇంతలో మా అమ్మకీ విషజ్వరం,” పరిస్థితి వివరంగా చెప్పిందా అమ్మాయి.

వైద్యం చేయించి తీసుకొచ్చి ఆ హరిగారింటి ముందు దింపుతుంటే, “మీ మేలు మర్చిపోలేం,” అనేసి కృతజ్ఞతగా నవ్వింది.

బదులుగా నవ్వి బయల్దేరినా మనోహరం, పక్కింటి గుమ్మం దగ్గర నిలబడి చూస్తున్న శ్యామసుందరిని గమనించలేదు.



శ్రీకాకుళేశ్వర స్వామి దేవాలయ సముదాయం

ఆ తర్వాత రెండు మూడుసార్లు, ఆ కృష్ణహరి గారింటి ముందునించెళ్తున్న మనోహరాన్ని నవ్వుతా పలకరించడం మొదలెట్టినా పెద్దాపురం అమ్మాయి పేరు యండమూరి మేనక అంట.

*

ఆ దీపాల వేళప్పుడు మొట్టమొదట కల్సుకున్న ఆ చింతచెట్టు కిందికి మనోహరాన్ని రమ్మని కబురు చేసిన శ్యామసుందరి ముఖం, గుళ్లో మండుతున్న హోమగుండం లాగుంది.

అది గమనించిన మనోహరం, "అలాగున్నా వేంటీ?" అన్నాడు.

"ఇలాగుండడం కరక్టే," అంది.

కాసేపయ్యేక, "అసలేవయ్యిందీ?" అన్నాడు.

సూదులు గుచ్చినట్టు ఆ మనోహరాన్నే చూస్తా, "ముందే చెప్పేను... నేను ఇష్టపడ్డ మనిషి, నేను చచ్చే దాకా నాకే సొంతమని, నా మనిషి ఇంకో ఆడమనిషికేసి కన్నెత్తి చూడకూడదు పన్నెత్తి పలకరించగూడదనీ. నా మనిషి నా గుండెల్లో దాక్కోవాలి. నా మనిషి కట్టిన మంగళసూత్రం నా మెళ్లో వేలాడాలి."

"ఇప్పుడేవయింది సుందరీ?"

"నీకేం అవ్వలేదుగానీ నాకుమట్టుకి చాలా అయ్యింది. ఇంక ముందు చాలా అవ్వబోతుందని నాకు చాలా బాగా అర్థమైపోతుంది... చాల్చాలు... ఈ జన్మకి చాలు," అంటా పెద్ద దణ్ణం పెట్టేసి ఆ చీకట్లో కల్సి పోయినా శ్యామసుందరిని ఆపేసి అర్థంగావటం లేదు చెప్పమన్నాడు.

ఆ మేనకతో మాటాడిన సంగతి ఎత్తింది.

అర్థమైన ఆ మనోహరం, "అయ్యయ్యో తనేదో సాయమడిగితే చేసేనంతే," అన్నాడు.

"ప్రతీ ఆడామగోళ్ల కథా ఇలా సాయాల్తోనే మొదల వ్వుద్ది. నువ్వు నాకు చెయ్యలేదూ పోస్టుడబ్బాలో ఉత్తరం వేసిన సాయం."

"ఆ పిల్ల విషయంలో ఒట్టి సాయమే," అంటా చాలా బతిమాలేడు, బామాలేడుగానీ ఏమాత్రం లాభం లేకపోయింది.

పెద్ద చప్పుడొచ్చేలాగ చేతులెత్తి దణ్ణమొకటి పెట్టేసెల్లి పోయినా మనిషి, మళ్లీ వాళ్లింటి తలుపు తెరవలేదు.

అసలేం జరిగిందని ఇంత అల్లరి చేసెల్లిపోయిందా సుందరి???

ఏమాత్రం అర్థంగావటంలేదా మనోహరానికి. దాంతో పొద్దుటా మధ్యాహ్నం సాయంత్రం వాళ్లింటి ముందునించే వెళ్తా ఆ గుమ్మంలోంచే చూస్తుంటే ఆ శ్యామసుందరి వున్న జాడ ఏమాత్రం తెలీటంలేదు.

మాధవాచార్ని కల్సి అడిగితే మొన్న తెల్లవారుజాము నెప్పుడో బందరు వెళ్తున్న నారాయణ కూడా బయల్దేరెల్లి పోయినా మనిషి, అక్కడ పొగబండెక్కేసి వాళ్లూరెల్లి పోయిందంట.

ఒక్కసారదోలాగయిపోయినా మనోహరం, అలాగ చానాళ్లుండిపోయేడు.

వెళ్లినా మనిషి తన మనసులోంచెళ్లకపోడంతో, రోజూ సైకిలేసుకుని ఆ దూళిపూడి నారాయణగారింటి ముందు నించెళ్తా మూసేసి ఉన్న ఆ ఇంటి తలుపుల్నే చూస్తున్నాడు. ఒకరోజు కాదు రెండు రోజులు కాదు చాలారోజులలా.

*

టెన్త్ ఫస్ట్‌క్లాస్‌లో పాసయిన మనోహరం బందర్లో డిగ్రీ తర్వాత, వాల్తేరెల్లి ఎమ్మెస్సీ చేస్తున్నప్పుడు కొడాలి సంబంధమొస్తే ఒకానొక పరిస్థితిలో, పెద్దోళ్ల బలవంతం మీద పెళ్లి చేసుకోవాల్సొచ్చింది. ఆ తర్వాత హైదరాబాదు బిహెచ్‌ఈఎల్లో ఉద్యోగం, ఇద్దరు మగపిల్లలు.

తన జీవితం ఎన్ని మలుపులు తిరుగుతున్నా ఆ శ్యామసుందరిని మర్చిపోలేకపోతున్నాడు. నీడలో నిలబెట్టి, క్లిక్‌త్రీ కెమెరాతో తీసిన ఫొటోలాగ మనసు నిండా ఆ శ్యామసుందరే. అదే వైలెట్ కలర్ వోణీలో అదే నల్లపరికిణీ జాకెట్టు, అదే మతాబా ముత్యాల నవ్వు.

*నేస్తం... మనసు చుట్టూ అల్లుకున్న మరోలోకంలో*
*నీ జ్ఞాపకాల బంగళాకి కాపలా కాస్తున్నా.*
*నీ ప్రాంగణంలో నీ చెలిమి సవ్వడి కోసం*
*తల వాకిటనే నిలబడి నిరీక్షిస్తున్నా*

ఇలా ఫోటో కవితలు రాసి పల్లకి పత్రికకి పంపించడం మొదలెట్టిన మనోహరం, అమ్మానాన్నల్ని చూడ్డానికి ఏడాదికోసారి భార్యాపిల్లల్తో వాళ్ల పాప వినాశనం వెళ్లి ఓ వారంరోజుల పాటుండి వస్తున్నాడు.

ఇలాగ, ఒకిటీ రెండూ కాదు, ఏకంగా పద్నాలు గేళ్లు గడిచిపోయినియ్యి.

*



కృష్ణహరిగారి ఇల్లు



శ్రీకాకుళంలో మాధవుడిగారి ఇంటి వీధి

ఈసారి ఊళ్లోకి దిగిన మనోహరం ఆ సాయంత్రం సైకిలేసుకుని గుణ్ణానికి ఎడంపక్క దార్లోంచి శ్రీకాకుళం వెళ్తుంటే చాలా బాగుంది వాతావరణం.

కాకుళేశ్వరస్వామి ఆలయంలోంచొస్తున్న ఆడోళ్ల తలల్లోంచొస్తున్న మల్లెపూల వాసన మా మత్తుగా వుంది. పంచాయితీ బజారులో ఉన్న తుమ్మని నాగదుర్గగారింటి ముందు భాగం పడగొట్టి షాపులు కడ్తుంటే అందమైన ఆడపిల్లలు సిమ్మెంటు గమేళాలు మోస్తున్నారు. పోస్టాఫీసు సందులో తెల్లటి ఆవులూ, తెల్లటి లేగదూడల మంద. అన్నీ తెలుపే. ఆ తెల్లటి మంద మధ్యలో తెల్లటి బట్ట లేసుకుని నడుస్తున్నారిద్దరు ఆడపిల్లలు. పదీ పన్నెండేళ్ల వయసున్న ఆ కవల పిల్లలిద్దర్నీ మతిపోయినట్టు చూస్తా ఉండిపోయేడు.

అదే ముక్కు, అదే నోరు, అదే నవ్వు, అదే నడక. అచ్చం అలాగే, ఆ శ్యామసుందరిలాగే ఉన్నారాళ్లిద్దరూ. ఆ శ్యామసుందరి వయసెనక్కెళ్లిపోయిందా?... ఆ శ్యామ సుందరి వయసక్కడాగిపోయిందా? తన గుండెలదురు తున్నాయి... తన కళ్లు చెదురుతున్నాయి. ఏంటీ విచిత్రం, ఏంటీ మాయ!!!

అలా చూస్తా వాళ్ల వెనకాలే నడుస్తున్నాడు మనోహరం.

సరాసరి నడుచుకుంటా వెళ్లినా కవలపిల్లలు ఆ దూళిపూడి నారాయణగారింట్లో కెళ్లిపోయేరు.

అయితే వీళ్లిద్దరూ శ్యామసుందరి బిడ్డలా? అను కుంటా, అదే ఇంటి ముందునించి మూడు నాలుగుసార్లు తిరిగేటప్పటికి కిటికీ ఊచల వెనకనించి తననే చూస్తున్న రెండు కళ్లు... సందేహం లేదు శ్యామసుందరే. వెనక్కొచ్చి చూస్తే ఆ కళ్లు మాయం...

ఈ వూళ్లోనే చిన్న మెడికల్ షాపు పెట్టుకు సెటిలైన మాధవుడి దగ్గరకెళ్లి తను చూసింది చెబితే, “అవునా!” అన్నాడు.

“ఔన్రా,” అన్నాడు మనోహరం.

“నేనైతే ఆ తర్వాత చూళ్లేదు తన్ని. అప్పుడెళ్లినా మనిషి మళ్లీ ఈ ఊరు రాలేదు... అడుగుదామంటే ఆ నారాయణ కాలం చేసేడు. అయితే ఇప్పుడొచ్చిందా? ఆ నారాయణాళ్ల పిల్లల్ని కనుక్కుని సాయంత్రం చెపుతా న్నీకు,” అన్నాడు.

*

ముసలిదైపోయిన ఆనాటి చింతచెట్టు కింద కూర్చున్న కాసేపటికొచ్చేడు మాధవుడు.

"ఏంట్రా లేటు?" అన్న మనోహరం పక్కనే కూర్చున్న మాధవుడు, "నువ్వు అనుకున్నది నిజమే... శ్యామసుందరి కూతుళ్లే ఆ కవల పిల్లలు," అన్నాడు.

"కలిసేవా సుందరిని?" ఆత్రంగా అడిగేడు మనోహరం. దూరంగా కృష్ణానదిలోంచొస్తున్న ఆ పడవనే చూస్తున్న మాధవుడు. "సరిగ్గా పద్నాలుగేళ్ల క్రితం చీరాలలో ఆకునూరి రాజగోపాలరావు అనే అతనితో పెళ్లయిందంట శ్యామసుందరికి. అయిన రెండేళ్లకి ఈ కవలలు పుట్టేరంట... ఆ తర్వాత ఆ సుందరికో విషయం తెల్సింది."

"ఏం తెల్సింది?"

"భర్తయిన గోపాలరావుకి సొంత మేనత్తతో సంబంధముందని..."

"అవునా!!!"

"మొదట్నుంచీ తన మగాడు తనకి తప్ప ఇంకెవరికీ సొంతం కాకూడదు అన్న పట్టుదలతో... పంతంతో వున్న సుందరి చాలా పెద్ద గొడవకే దిగింది భర్తతో.

"కానీ....ఆ గొడవలో, ఆ ఘర్షణలో చాలా దారుణంగా ఓడిపోయినా శ్యామసుందరికి ఇంకేం చెయ్యాలో అర్థంకాలేదు.'పెళ్లయి ఇన్నాళ్లయిపోయింది. ఇద్దరు పిల్లలు కూడా పుట్టేసేరు. ఇప్పుడు పట్టుదలకిపోతే పిల్లలేమయిపోతారూ???.... సర్లే ఎలాగోలా పడనీ ఆ మనిషిని,' అనుకుంటా సర్దుకుపోతుంది."

"అలా సర్దుకుపోయే తత్వం కాదే ఆ సుందరిది?" అన్నాడు మనోహరం.

"చెప్పేను గదా ఆ పిల్లల కారణంగా సర్దుకుపోడం మొదలెట్టిందిరా... కానీ..."

"ఆఁ... కానీ...?"

"ఆ మొగుడికీ, ఆడి మేనత్తకీ చాలా అడ్డుగా వున్న ఈ శ్యామసుందరిని చూసి చూసి ఒక రాత్రిపూట ఎలకల మందు పెట్టి చాలా దారుణంగా చంపేసేరాళ్లు... ఇదంతా జరిగి పన్నెండేళ్లయిపోయిందంట," అంటా చెప్పడం ఆపేడా అగ్నిహోత్రం మాధవాచార్యులు.








డా. కె.వి. రమణరావు 22 నవంబర్ 1957న జన్మించారు. మొదటి కథ *పరుగు పందెం* 24 మే 2006 నవ్య వీక్లీలో అచ్చయ్యింది. డెబ్బయికి పైగా కథలు రాశారు. పుట్టిల్లు, బురుజు వీధి కథాసంపుటాలు ప్రచురించారు. కొన్ని వ్యాసాలు, కథాసమీక్షలు రాశారు. అధ్యాపక వృత్తిలో పదవీ విరమణ చేశారు. *నివాసం హైదరాబాద్.*

# పొగమంచు




* డా. కె.వి. రమణరావు

ఉదయం తొమ్మిది దాటినా పొల్యూషన్‌కి పొగమంచు తోడై రోడ్డు స్పష్టంగా కనపడ్డంలేదు.

"అమర్ తొమ్మిదికల్లా వస్తానన్నాడు," అంది శ్రావ్య బిల్ తెమ్మని వెయిటర్‌కి సైగ చేస్తూ.

"వస్తాడంటావా? యీ ప్రోగ్రాం వీకెండ్ ఎందుకు పెట్టుకున్నావు? యిప్పటికే మూడుసార్లు కలిశారు. అన్నీ మాట్లాడుకోలేదా?" ఖాళీకప్పు కిందపెట్టి అడిగింది అంకిత.

"యితను ఆనెస్ట్, పాజిటివ్‌గా వున్నాడు. పోయినసారే ఓకే చెప్పడానికి సిద్ధమయ్యాడు. నాకూ ఫరవాలేదనిపించినా యింకోరోజు కలవాలన్నాను. విషయాలన్నీ కవర్ అయ్యాయిగాని మనసు విప్పి ఫ్రీగా మాట్లాడుకోలేదు. అతన్ని కొన్నిచోట్లకి తీసుకెళ్లాలి, పగలైతేనే కుదుర్తుంది."

"ఆనెస్ట్ అంటున్నావు, అతనికి నువ్వు ఓకే అని చెప్తున్నావు, నువ్వు ఫైనల్‌గా నిర్ణయించుకోవడమే మిగిలినప్పుడు యింకా లాగడ మెందుకు చెప్పు?"

"పృథ్వితో పెళ్లయ్యాక మూడేళ్లు నరకం అనుభవించి పాతికేళ్లకే వదలిపోయాను. యిప్పుడీ అమర్‌బాబుకి పొగమంచు ముందుగానే క్లియర్ చెయ్యకపోతే నా గతం మిస్టరీగానే మిగిలి ముందు రోజుల్లో అనుమానాలకు దారితీసి ప్రమాదాలు జరగొచ్చు. కాలం మారింది, మనం తెరల వెనక లేము. పొయ్యి కంటే పెనం మేలని అమ్మ కూడా చెప్పింది."

"అమర్‌కిది మొదటి పెళ్లే, మంచివాడిలాగే కన్పిస్తున్నాడు. నువ్వు రెండేళ్లుగా డైవోర్సీవి. చక్కగా, పెళ్లికాని అమ్మాయిలా వున్నంత మాత్రాన నువ్వు మరీ ఓపెన్‌గా మాట్లాడక్కర్లేదు. భయపడి వెళ్లిపోగలడు. యీ ఆర్నెల్లలో యిద్దరు పెళ్లికొడుకులను వాళ్ల మాటలు నమ్మక వద్దనుకున్నావు..."

"యితను మొదటి పెళ్లికొడుకైనా ముప్పైయ్యేళ్ల బ్రహ్మచారి. ఫ్యామిలీ సమస్యల నుంచి మొన్ననే తెరపిన పడ్డాడు. ఆడపిల్లల హవా నడుస్తున్న యీ కాలంలో తక్కువ ప్యాకేజీతో, చూడ్డానికి ఓ మాదిరున్న యితని క్కూడా యెక్కువ ఆప్షన్సేమీ లేవు."

"యిలాంటి విలువైన అభిప్రాయాలను దయచేసి అతనికి చెప్పకు తల్లీ," చిరుకోపంతో చేతులు జోడించింది అంకిత.

"యిదిగో దగ్గరికొచ్చానని మెస్సేజి. పద వెళ్దాం," వెయిటర్ తెచ్చిన బిల్ పే చేసి లేచింది శ్రావ్య.

ఉడుపి హోటల్ బయటికొచ్చి నిలబడ్డారు.

అమర్ కారొచ్చి ఆగింది. అంకిత కూడా ఉండడం చూసి బయటికొచ్చాడు అమర్.

పలకరింపులయ్యాయి.

"నేను మీతో వెళ్లినట్టు సాక్ష్యం కోసం అంకితను తెచ్చుకున్నాను," అంది శ్రావ్య నవ్వి.



మిగతా ఇద్దరూ ఒక్కక్షణం తెల్లబోయి తర్వాత పెద్దగా నవ్వారు.

అంకిత శ్రావ్యవైపు కోపంగా చూసి, "బ్రేక్‌ఫాస్ట్‌కి కలిసి వచ్చాం. యిది యిలాగే మాట్లాడుతుంది, లైట్‌గా తీసుకోండి," అంది.

"వై నాట్, మంచి ఐడియా కదా," అన్నాడు అమర్.

అంకిత బైచెప్పి వెళ్లిపోయింది.

"మొదట యెక్కడికెళ్తున్నాం?" అమర్ అడిగాడు శ్రావ్య కార్లో కూర్చున్నాక.

"బొటానికల్ పార్క్," అంది శ్రావ్య తన ఫోనులో లొకేషన్ పెడ్తూ.

పార్కు చేరాక లోపల నడుస్తూ తమ ఆఫీసుల్లో పని సమస్యలు, బాసుల గురించి తాపీగా మాట్లాడు కున్నారు. ఉదయంపూట కావడంతో పిల్లలకోసం గిల్టీగా వీకెండ్ పిక్నిక్కుల కొచ్చిన కుటుంబాలు తప్ప జనం పెద్దగా లేరు. పొగమంచు తగ్గుతోంది. పచ్చటి పరి సరాలు, చల్లనిగాలితో ఆహ్లాదకరంగా ఉంది.

అమర్ మృదువుగా మాట్లాడుతున్నాడు.

'పురుషదర్పం కనిపించడం లేదు,' అనుకుంది శ్రావ్య.

ఓ చప్టామీద కూర్చుని భవిష్యత్తు కెరీర్ ప్రణాళిక ల్లోకి వెళ్లారు. అవి ఇదివరకే ప్రస్తావించుకున్నా ఇప్పుడు వివరంగా మాట్లాడుకోవడంలో ఒకర్నొకరు తెలుసు కుంటున్నారు. 'తనలాగే అతనికీ నేలవిడిచి సాముచేసే ఉద్దేశం లేదనీ, ప్రశాంత జీవనాన్ని కోరుకుంటున్నాడనీ,' శ్రావ్యకు అర్థమైంది.

పెళ్లైన తర్వాత మూడేళ్లపాటు పృథ్వి తనని అను మానించి రోజుల తరబడి హింసించడం, రాజీకి వచ్చినట్టే వచ్చి మళ్లీ మొదలుపెట్టడం, చివరికి అది అతని శాశ్వత బలహీనతగా గుర్తించి విడాకులు తీసుకోవడం క్రితంసారి కలిసినప్పుడు తను అమర్‌కి క్లుప్తంగా చెప్పింది.

జాగ్రత్తగా విని, 'అర్థం చేసుకోగలనని, దాన్ని మర్చిపోదామని, తనెప్పుడూ ఆ ప్రస్తావనే తీసుకురాన,'ని హామీ ఇచ్చాడు. అయినా తను ఈరోజు చెప్పబోయే కఠినమైన విషయాల్ని ఎలా తీసుకుంటాడో చూడాలి అనుకుంది శ్రావ్య.

మాటల్లో పని, కుటుంబజీవితాల మధ్య సమ తూకం ప్రసక్తి వచ్చినప్పుడు, నాజూగ్గా వున్న శ్రావ్యకేసి చూసి, 'జిమ్ మళ్లీ మొదలుపెట్టాను,' అన్నాడు లేచి చిరుబొజ్జను చూసుకొని సిగ్గుపడుతూ,

అరగంట నడిచాక శ్రావ్య ఒకవైపుగా వున్న పెద్ద చెట్టు దగ్గరికి తీసుకెళ్లింది. అక్కడి బెంచీ మీద కూర్చున్నారు. సంభాషణలో విరామం వచ్చింది. కొంత దూరంలో కొలనులో బాతులు స్వేచ్ఛగా ఈదుతున్నాయి.

మరోచెట్టు కింద దుప్పటిమీద ఓ చిన్నకుటుంబం విడిది చేసింది. తల్లి నవ్వుతూ చూస్తూంటే తండ్రి సరదాగా గారడిచేసి ఖాళీబుట్టలోంచి వింత వస్తువుల్ని తీస్తున్నాడు. పిల్లలు ఆశ్చర్యపోతున్నారు.

"పెళ్లికి ముందు పృథ్వీ, నేను తరచుగా ఈ బెంచీ మీదే కూర్చునేవాళ్లం," అంది శ్రావ్య హఠాత్తుగా అతని వైపు చూసి.

"మీది లవ్ మ్యారేజా?" తెల్లబోయిన మొహంతో అడిగాడు.

"కొంచెం అలాంటిదే. నేను చేరేప్పటికే అతనా కంపెనీలో పనిచేస్తున్నాడు. నేను పాటలు పాడ్తానని చెప్పానుగా. 'సంగీతమంటే యిష్టమని' పరిచయం చేసు కున్నాడు. పార్టీల్లో పొగిడి, పాడమని ప్రోత్సహించేవాడు. ఆఫీసులో నన్ను బాగా సపోర్ట్ చేసేవాడు. తెల్లగా, నీట్‌గా, హ్యాండ్సమ్‌గా, చురుగ్గా వుండేవాడు. డ్రెస్ సెన్స్ బాగా వుండేది. మా అమ్మను మొదట్లోనే మెప్పించి యింటికొచ్చే వాడు. టీనేజీలోనే నాన్న పోయి, అమ్మ నీడలో పెరిగి, చదువు తప్ప వేరేవి పట్టించుకోని, వయసులో వున్న అమ్మాయికి అంతకంటే యేంకావాలి? యిద్దరిళ్లలో వొప్పుకున్నా యేడాదిగ్గాని మా పెళ్లవలేదు. ఆ టైమంతా బాగా తిరిగాం."

"మిమ్మల్ని బాగా ట్రాప్ చేసినట్టున్నాడు," మొహం చేదుగా పెట్టాడు అమర్.

"అది తెలీదు. కానీ నేనే అతనంటే చాలా యిష్టపడి తిరిగాను. తప్పంతా అతనిదేనని యిప్పుడు

మీతో అబద్ధం చెప్పను. పెళ్లికి ముందు పృథ్వీ సిన్సియర్ గానే వుండేవాడు. తనకి అనుమానించే గుణముందని అతనికే తెలీదో లేక పెళ్లయ్యాక మార్పొచ్చిందో చెప్పలేను. యిలాంటి రొమాంటిక్ ప్రదేశాల్లో యెన్నో సెల్ఫీలు తీసు కున్నాం. అలాంటి సెల్ఫీలంటే మోజు కూడా అతని బలహీనతలో భాగమని అప్పుడు తెలీదు."

అసంతృప్తిగా చూసి, "యిలాంటి గతాలను ప్రస్తావించకూడదని అనుకున్నాం గదా?" అడిగాడు అమర్.

"జవాబు సాయంత్రం చెప్తాను, అంతవరకూ వోపిగ్గా వుండండి," అని టాపిక్ మార్చి తన చదువు గురించి చెప్పింది.

అమర్ తేరుకుని తన చదువు వివరాలు కూడా ఒక క్రమంలో చెప్పుకు పోయాడు.

"క్యారమ్స్ ఆటంటే పిచ్చితో మొదట్నుంచి చదువుని నిర్లక్ష్యం చేశాను. అమ్మ అనారోగ్యం మరో సమస్య. మంచి కాలేజీల్లో సీటురాక ఉద్యోగం ఆలస్య మైంది," అని ముగించాడు.

మధ్యాహ్నామైంది. ఆ చిన్న కుటుంబంలో తల్లి బుట్టలోంచి నిజమైన భోజనాలు తీసింది. అటువైపు చూస్తూ ఆకలి గుర్తొచ్చినట్టు...

"లంచ్‌కి యెక్కడికెళ్దాం?" అడిగాడు.

శ్రావ్య చెప్పింది. 'సుశాంతి' రెస్టారెంట్‌లో ఖాళీగా వున్న ఫ్యామిలీ రూంలో మూలన కూర్చున్నారు.

"యిక్కడీ టైంకి రష్ మొదలవదు. యిది పృథ్వీ ఫేవరేట్ రెస్టారెంట్. చాలాసార్లు వచ్చాం," అంది నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ,.

"యిక్కడా సెల్ఫీలు తీసుకున్నారా?"

"తొలిరోజుల్లో తీసుకున్నాం. యిక్కడ నాకే మిష్టమో గుర్తుంచుకుని తనే ఆర్డరిచ్చేవాడు, పొంగిపోయే దాన్ని," అని, "మీరేం తీసుకుంటారు?" మెనూ కార్డిచ్చి అడిగింది.

"యేదైనా ఫర్లేదు," అన్నాడెటో చూస్తూ.

వెయిటర్ వచ్చి శ్రావ్యను పలకరించి, అమర్‌ను ఆసక్తిగా చూసి, ఆర్డర్ తీసుకుని వెళ్లాడు.



శ్రావ్య తన బాల్యం, సంగీతం విశేషాలు చెప్పడం మొదలుపెట్టింది.

అమర్ మొహంలోకి మళ్లీ కళ వచ్చింది.

తినడమయ్యాక, "వాట్ నెక్స్‌ట్?" అన్నాడు.

"మల్టిప్లెక్స్. యీ యెండ సమయంలో సాయంత్రం వరకూ మాట్లాడుకుంటూ గడపడానికదే మార్గం."

మల్టిప్లెక్స్ చేరాక జనం లేని, నిదానంగా నడిచే సినిమా కెళ్లారు.

"పృథ్వీ యిలాంటి సినిమాలకే రహస్యంగా తీసుకొచ్చేవాడు. టికెట్లు దాచి తర్వాత అమ్మకు చూపించి నన్ను వుడికించేవాడు," అంది చిన్నగా నవ్వి.

చీకట్లో అమర్ భావాలు కనిపించలేదు.

సినిమా నడుస్తూండగా కుటుంబ సంగతుల్లోకి వెళ్లారు. అతని బాల్యం, తండ్రి చిరుద్యోగం, అక్కల పెళ్లిళ్లు ఎందుకు ఆలస్యమయ్యాయో, తల్లి క్యాన్సర్‌తో ఎలా బాధపడిందో విచారంగా చెప్పాడు.

శ్రావ్య తన తల్లి, దూరంగా వున్న అన్నయ్య తత్వాలను వివరించింది. అమ్మా నాన్నల డిసిప్లిన్ తేడాల వల్ల చిన్నప్పుడు తామెలాంటి చిక్కుల్లో పడిందీ చెప్పి నవ్వించింది. అతనూ ఉత్సాహంగా అలాంటి కాలేజీ రోజుల్లోకి వెళ్లాడు.

సినిమా ముగిసి బయటికొచ్చాక, "యింక చివరి మజిలీకెళ్దాం," అన్నాడు టైం చూసుకుని.

నీరెండ మొదలవుతోంది.

"శిల్పారామం," అంది కారువైపు నడుస్తూ.

శిల్పారామంలో సందడిని దాటి నిర్జనంగావున్న ప్రదేశానికి తీసుకెళ్లింది.

చెట్లగుబురు కింది గట్టుమీద కూర్చున్నారు. దూరంగా పచ్చికలో పిల్లలు ఆడుకుంటున్నారు.

"యిక్కడ ప్రైవసీ వుంటుంది," అంది శ్రావ్య.

"యిది కూడా మీ నోస్టాల్జిక్ స్థలమా?" అడిగాడు అపాలజిటిక్‌గా.

"యిప్పుడు తల్చుకుంటే చేదు జ్ఞాపకాలు," అని, "ఇక్కడే పృథ్వి తనకిష్టమైన పాటలు పాడించుకుని వీడియోలు రికార్డు చేసేవాడు," అంటూ ఫోనులో వెతికి వీడియో ప్లే చేసింది.

"మీరు చిన్నగా, ఫ్రెష్‌గా వున్నారు. పాట బావుంది. వీడియో వేరువేరు కోణాల్లో ప్రొఫెషనల్‌గా తీశాడు, నైపుణ్యం వున్నవాడే," మెచ్చుకోకుండా ఉండలేక పోయాడు.

శ్రావ్య నవ్వి అతనికి ఒక ఫోటో చూపింది.

"యితనేనా పృథ్వి? స్మార్ట్‌గా బావున్నాడు! పెళ్లికి ముందే మీరతన్ని గాఢంగా ప్రేమించినట్టున్నారు."

"ఔను. అది తప్పుకాదుగా? నాలాంటివాళ్లు యెవరైనా ఆ పనే చేస్తారు. ప్రేమించకపోవడమే సమస్య కదా?"

"అబ్బే తప్పనటం లేదు," సర్దుకున్నాడు.

ఓ పక్షి వచ్చి చెట్టుమీద వాలి భయంగా వెనక్కి చూసి వెంటనే లేచి వెళ్లిపోయింది.

"ఆ సంగతి తర్వాత చూద్దాం. పెళ్లి తర్వాత పేరెంట్స్, పిల్లలు, యిల్లు, టూర్స్, హాబీస్ వీటి ప్రయారిటీస్ ఆలోచిద్దామన్నారు పోయినసారి. అవి చెప్పండి," శ్రావ్య సూచించింది.

అమర్ తన అభిప్రాయాలన్నీ చెప్పాడు. ఆమె తన ఆలోచనలను పంచుకుంది. ఇద్దరికీ అవికూడా దాదాపుగా కలిసినట్టనిపించింది.

"మనం మూడోసారి కలసినప్పుడే అన్ని విషయాల్లో అభిప్రాయాలు మ్యాచ్ అయ్యాయి. పొద్దున్నుంచీ వొక్కక్కటీ యింకా వివరంగా తెల్సుకున్నాము. యీ రోజు కూడా మీరు నిజాల్ని నిర్మొహమాటంగా చెప్పారు. నేనర్థం చేసుకున్నాను. నేనలాంటివి పూర్తిగా మర్చిపోతాను. నాకైతే యిక ఆలోచించాల్సిందేమీ కన్పించడం లేదు. మనం ముందుకు వెళ్లొచ్చు," అన్నాడు ఓ నిర్ణయానికి వచ్చినట్టుగా.

వెలుతురు తగ్గుతోంది. ఒకసారి చలిగాలి వీచింది.

"మీరింత దూరం వచ్చారు కాబట్టే మీరింకా కొన్ని తెల్సుకోవాలి. యీ మెయిల్ చదవండి," అంది శ్రావ్య.

చదివేప్పుడు కలిగిన అప్రసన్న భావాల్ని ఆదుపు చేసుకుంటూ, "యిది మీరు పృథ్వికి అప్పట్లో యెంతో రొమాంటిగ్గా రాసిన మెయిల్. యిట్స్ ఓకే," అన్నాడు.

"థాంక్స్," అని శ్రావ్య తన ఫోను తీసుకుని మౌనంగా ఒక ఫోటోల ఫోల్డర్ తెరిచి, "యివి చూడండి," అంది.

అతను అయిష్టంగానే తీసుకుని ఒక్కొక్కటీ చూశాడు. అతని సెల్ఫ్ కంట్రోల్ మాయమై మొహం వివర్ణమైంది.

"వద్దన్నా యివన్నీ నాకెందుకు చూపిస్తున్నారు?" అన్నాడు దెబ్బతిన్నట్టుగా, నిరసనగా.

"యెందుకంటే మన పెళ్లైన వెంటనే పృథ్వీ యిలాంటివెన్నో మీకు చూపిస్తాడు కాబట్టి... మీరు ఫైనల్ నిర్ణయం తీసుకునే ముందే చూస్తే మంచిదని," అంది నిదానంగా.

అతను నిర్ఘాంతపోయి చూశాడు.

"దేశమేదైనా విడాకులు తీసుకున్న మహిళను యింకా తక్కువగానే చూస్తున్నారు. భర్తపోయిన స్త్రీలే మేలు, తప్పు వాళ్లమీద రుద్దరు. అందుకే, ఆడవాళ్లలో కొద్దిమంది డామినేట్ చేసేవాళ్లని మినహాయిస్తే, మిగతా వాళ్లంతా భర్త చుట్టూనే తమ లోకం నిర్మించుకుంటారు. యెలాంటివాడైనా రాజీపడ్తారు. మరీ భరించ లేనప్పుడే విడాకులు తీసుకుంటారు. యివి మీకు తెల్సినవే."

"నిజమే," కొంత తేరుకుని చూశాడు.

"నాదింకా వింతైన పరిస్థితి. డైవోర్స్ తీసుకున్న తర్వాత కూడా, 'తప్పు తెల్సుకున్నానని, మళ్లీ పెళ్లి చేసుకుందామని,' వెంటపడ్డాడు పృథ్వి. మూడేళ్ల సంసారంలో అతని హావాభావాలన్నీ తెలిశాయి కాబట్టి నేనీసారి ఆ మాటలకు పడలేదు. అతనిలోని కక్షని చూడ గలిగాను. నమస్కారం పెట్టి పొమ్మన్నాను," అని దీర్ఘంగా ఊపిరి తీసుకుంది.

"పృథ్వి ఫ్యూచర్‌లో కూడా మిమ్మల్ని ట్రబుల్ చేస్తాడని భయపడుతున్నారా?"

"నన్నుకాదు, మిమ్మల్ని! మన పెళ్లయ్యాక మీతో స్నేహం చేసుకుని, పెళ్లికాక ముందే నేనెంత ఫాస్టో వర్ణించి, యీ సాక్ష్యాలన్నీ చూపించి, నావల్ల యెంత ప్రమాదమో వాదించి, మీ మతి చెడగొట్టి మనిద్దరిమీదా కక్ష తీర్చుకుంటాడు... పృథ్విలో ఆ సైకిక్ మెంటాలిటీ ఉందని గమనించాను..."

అమర్ అవాక్కై కళ్లప్పగించి చూశాడు.

ఆమె మాటలు సానుభూతి కోరుకుంటున్నట్టు కాక భావరహితంగా సమాచారం ఇస్తున్నట్టుగా ఉన్నాయి.

తనే మళ్లీ అంది.

"నాగురించి భయంలేదు. వైరాగ్యంలో పడి మానసికంగా సన్యసిద్దామని బుద్ధుడు, శంకరుడు, జెకెల పుస్తకాలు చదివాను. కానీ 'జీవితం విలువైందని, అది గతం కాదు వర్తమానమని, మార్పు వొక్కటే శాశ్వతమని,' తెల్సింది. నేను పాత బరువును మోస్తూ కుంగిపోకూడదని నడక మళ్లీ అందుకోవాలని అర్థమైంది. నేనిప్పుడు కొత్త శ్రావ్యని."

కాసేపు తర్వాత అతనేదో చెప్పబోతే, "మీరిప్పుడే ఫైనల్ నిర్ణయం చెప్పక్కర్లేదు. ఓ నెల టైం తీసుకోండి. మీ నిర్ణయమేదైనా నాకు సమ్మతమే. కానీ వోకే చెప్పాలను కుంటే మాత్రం భవిష్యత్తులో వొచ్చే కవ్వింపులు దృష్టిలో పెట్టుకునే చెప్పండి. అంతేకాదు, నాకేదో మేలు చేశానన్న భావన కూడా మీలో వుండకూడదు," అంది లేస్తూ.

అసురసంధ్య ముగిశాక వెలిగిన లైట్ల కాంతిలో దాదాపు మౌనంగా నడిచారు. ఆఫీసు పనిమీద పది రోజులు ఢిల్లీ వెళ్తున్నట్టు అమర్ దారిలో చెప్పాడు. అతని లిఫ్టుని మృదువుగా వారించి, క్యాబ్‌లో ఇంటికి చేరింది శ్రావ్య.

మూడువారాల తర్వాతి ఆదివారం సాయంత్రం శ్రావ్య, అంకిత 'సుశాంతి' రెస్టారెంట్లో కూర్చున్నారు.

"ఇక్కడికెందుకు తీసుకొచ్చావు? నా ఫ్లాట్‌లో చక్కగా వండుకుని తినేవాళ్లంగా?" అడిగింది అంకిత ఇబ్బందిగా.

"యీ రెస్టారెంట్‌కి నాకూ యేదో వింత సంబంధ మున్నట్టుంది," అని తన ఫోన్ ఇచ్చి, "యీ మెయిల్ చూడు," అంది శ్రావ్య.

అది ఆరురోజుల కింద అమర్ పంపిన మెయిల్.

'ఆరోజు మీరు చెప్పిందంతా విన్న తరువాత మిమ్మల్ని మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. మీలాంటి వ్యక్తిత్వమున్న మనిషిని పెళ్లి చేసుకుంటే అది నా భాగ్యమనే అనుకోవాలి. కానీ పెళ్లైన తర్వాత జరగబోయే కొన్ని పరిణామాలను యెదుర్కోగలిగే మానసిక స్థైర్యం నాకుందా అనేదే ప్రశ్న. నేనింకా నన్ను తెలుసుకోవడంలోనే ఉన్నాను. నామీద నాకు నమ్మకం కలిగితేగానీ ముందుకు వెళ్లలేను. మీరు వచ్చే ఆదివారం సాయంత్రం సుశాంతి రెస్టారెంట్‌లో డిన్నర్‌కి రండి. ముందుకు వెళ్లే ధైర్యం ఉంటే వస్తాను. ఎనిమిది లోపల నేను రాకపోతే నన్ను పిరికివాడిగా భావించి మీరు వెళ్లిపోవచ్చు. మీకు కలిగే అసౌకర్యానికి మన్నించాలి.'

అదీ దాని సారాంశం.

"యితను భలే దొరికాడు. నీకు సరిగ్గా సరితూగుతాడు. యేదోవొకటి మెయిలు ద్వారా చెప్పొచ్చుగా? యీ డిటెక్టివ్ యుగంధర్ సస్పెన్సేంటి?"

"ఆ మాత్రం సరదా వున్నందుకు సంతోషించు."

"నన్ను తీసుకొచ్చావంటే నీకతనొస్తాడన్న నమ్మకం పూర్తిగా లేనట్టేగా? అయినా నువ్వవన్నీ చెప్పాక యింకేమొస్తాడు!"

శ్రావ్య ఏ భావమూ లేకుండా కిటికీలోంచి బయటికి చూస్తోంది.

టైం ఎనిమిదవుతోంది.

"వస్తాడంటావా?" అడిగింది అంకిత.

"నాకేం తెలుసు? తలుపువైపు చూస్తూండు," నవ్వింది శ్రావ్య.

వెయిటర్ నిశ్శబ్దంగా వచ్చి కుండీలో కొత్త పూలు పెట్టి వెళ్లాడు.

రెండు నిమిషాల తర్వాత అమర్ లోపలికి రావడం కనిపించింది.



✻ ఎ. జగన్నాథశర్మ

# ద్రావిళ్లూ! గిలకబావులూ!!

అటు పదిళ్లకీ, ఇటు పదిళ్లకీ ఒకటే పెరడు. రెండిళ్ల వరుసలకీ మధ్యలో ఉన్నదది. ఆ పెరడులో కొబ్బరి చెట్ల సహా అనేక చెట్లుండేవి. మూడు గిలకబావులుండేవి. గిలకబావులు మూడింటికీ నలువైపులా



నాలుగు గిలకలుండేవి. మొత్తం పన్నెండు గిలకలు.

తెల్లారుజాము నాలుగుగంటల నుంచీ, రాత్రి పదిగంటలవరకూ ఆ గిలకలు అవిరామంగా తిరుగుతూనే ఉండేవి. నీరు చేదుతూనే ఉండేవారంతా. మడిస్నానాలూ, మైలస్నానాలూ అన్నీ అక్కడే జరిగేవి. పాపాలూ, పుణ్యాలూ జమిలిగా కరిగిపోయేవి.

బావుల చప్టాలన్నీ నున్నగా ఉండి, మెరిసిపోయేవి. నాచుపట్టడం, నీరు నిలవ ఉండడం జరిగేదికాదు. ఎప్పటికప్పుడు ముత్తయిదువులు చప్టాలను శుభ్రం చేస్తూ ఉండేవారు. దోసెళ్లతో ఉప్పుతెచ్చి, చప్టాల చుట్టూ ముగ్గువేసినట్టుగా పోసేవారు. దానితో క్రిమికీటకాదులు వచ్చేవికావు.

ప్రతి బావిలోనూ రెండు మూడు తాబేళ్లుండేవి. ఆ తాబేళ్లను పూజిస్తూ పసుపుకుంకాలూ, పువ్వులూ బావిలో వేసేవారంతా. అగ్రహారంలోని అనేక విషయాలు కబుర్లయ్యేదప్పుడే! కథలయ్యే దప్పుడే! వాటిని విడతలు వారీగా చెప్పు కునేవారు.

ఇటు పదిళ్లూ ద్రావిళ్లవి. అటు పదిళ్లూ ఆరామ ద్రావిళ్లవి. ద్రావిళ్లు కొంచెం దోతరుపుగా ఉండేవారు. ఆరామ ద్రావిళ్లు మెత్తగా ఉండేవారు. ద్రావిడ

ఆడపిల్లలు తెగింపుతో ఉండేవారు. ఆరామ ద్రావిళ్ల ఆడపిల్లలు భయం భయంగా, బెదురు బెదురుగా ఉండేవారు. ద్రావిడ పిల్లలు స్నానాలు చేస్తుంటే... ఆరామ ద్రావిడ పిల్లలు అంత దూరంలో నిల్చునేవారు. అదే ఆరామ ద్రావిడ పిల్లలు స్నానాలు చేస్తుంటే, ద్రావిడ పిల్లలు వచ్చి గోల గోల చేసేవారు. రెండు వర్గాల మధ్యా చిన్నచిన్న గొడవలు జరిగేవి. సద్దుమణిగేవి.

'మీ అంత కారం మేము తినవండీ,' అనేవారు ఆరామ ద్రావిళ్లు.

'ఉప్పు కారం లేని తిండి, అదేం తిండి? చప్పిడి తిండి' అనేవారు ద్రావిళ్లు.

ద్రావిళ్ల వంటలే వేరు. ఆవపెట్టిన కూరలూ, కందాబచ్చలీ, సివంగి పులుసూ, తామరతూళ్లూ, మామిడి అల్లం ముక్కలంటూ ఏకరువు పెట్టేవారు వారు. బెండకాయ వేపుడూ, మజ్జిగపులుసూ, సొరకాయపప్పూ, చారంటూ ఆరామ ద్రావిళ్లు వంట చాలించేవారు. పొడులు కూడా ఇద్దరిమధ్యా వేర్పాటువాదాన్ని ప్రోత్స హించేవి. ద్రావిళ్లు నువ్వులపొడి తింటే... ఆరామ ద్రావిళ్లు కందిపొడి తినేవారు. ఈ వైరుధ్యాలూ, వైషమ్యాలూ అక్కడికక్కడే! పొరపొచ్చాలు ఉన్నాయని పొరపాటున ఇరువర్గాల మధ్యా ఎవరైనా ప్రవేశించారో! అంతే సంగతి! వారి అంతు చూసేదాకా ద్రావిళ్లు నిద్ర పోయేవారుకాదు. పరాయివారికి పాండవులూ, కౌరవులూ కలసి నూట అయిదుగురు అన్నదమ్ము లన్నట్టుగా, ద్రావిళ్లంతా ఒకటేనంటూ కలసిపోయి, పెరవారికి చుక్కలు చూపించేవారు.

ఆరామ ద్రావిడ అమ్మాయిలు, ద్రావిడ అబ్బాయి లనూ, ద్రావిడ అమ్మాయిలు, ఆరామద్రావిడ అబ్బాయి లనూ ప్రేమించేవారు. పెరటిలో గిలకబావుల దగ్గరే వారి సైగలూ, సంభాషణలూ సాగేవి. ఏకాంతం కోసం చెట్లచాటుకి పోయేవారు. గమనించిన పెద్దలు, ఒకరు గట్టిగా, ఒకరు మెత్తగా ఉంటేనే కాపురం నిలబడుతుంది. బాగానే ఉన్నది జంట అనుకునేవారు. పెళ్లి వరకూ వచ్చిన జంటలు తక్కువే! వస్తే ఆ జంటల తల్లిదండ్రులు బావా అంటే బావా అని, వదినా అంటే వదినా అని ఆప్యాయతలూ అనురాగాలూ పంచుకునేవారు. 'అన్న గారికి పప్పు చేగోడీలు ఇష్టంకదా! చేశాను, తీసుకోండి,' అంటే... 'దిబ్బరొట్టె అంటే మా అన్నగారు పిచ్చెక్కి పోతారట కదా! వేడివేడిగా ఉంది, తీసుకువెళ్లండి! చిన్న గిన్నెలో నువ్వులనూనె కూడా పెట్టాను. అది వేసుకుని తినమనండి. నంజుడికి పెసరపప్పు పచ్చడి చేశాను, అదికూడా పెట్టాను. వడ్డించండి,' అనేవారు.

ఒకసారి ఏమైందంటే... అగ్రహారంలోని పాత్రుడు కోనేరూ, కొత్త చెరువూ, పెద్ద చెరువూ అన్నీ ఎండి పోయాయి. చుట్టుపక్కలవారికి చుక్కనీరు కరువయింది. ద్రావిళ్ల గిలకబావులు మాత్రం ఎండిపోలేదు. సమృద్ధిగా నీళ్లున్నాయి అందులో. మిగిలిన కులాలవారు పక్క ఊరి చెరువుల నుంచో, బావుల నుంచో నీరు తెచ్చుకుని, బతుకు జీవుడా! అనుకుంటుంటే... పాపం! దళితులకు నీరు కరువైంది. నోరెళ్లబెట్టి నీరసించారంతా. అప్పుడు ద్రావిడ కుటుంబాలన్నీ ఒక్కటయ్యాయి. దళితుల్ని తమ నట్టిళ్లలోంచి పెరట్లోనికి రానిచ్చి, బావుల నీరిచ్చారు వారికి. ఎంత కావాలంటే అంత నీరు చేదుకోండి అన్నారు.

మాతంగి అంటే ఎవరనుకున్నారు? సాక్షాత్తూ పార్వతి! మీరు మా ఇంట్లోంచి నడుస్తున్నారంటే... మాకంతా శుభమే జరుగుతుంది. అందుకని మీరు నడిచి నంత మేరా ముగ్గులు వేస్తాం. పసుపూ, కుంకాలూ, పువ్వులూ జల్లుతాం... దీపాలుపెట్టి స్వాగతిస్తాం. రండి అన్నారు. అన్నట్టుగానే చేశారు. ఆనాడెంత ఆనందిం చారో దళితులు. ఎంతగా ఉప్పొంగి దీవించారో మరి!

ఆ దీవెనల ఫలితమేమో! ద్రావిడ పిల్లలు కొందరు హైదరాబాద్‌లాంటి మహానగరాల్లో 'సెటిలర్స్' అయితే మరికొందరు అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌కి వెళ్లి అక్కడ 'ఎన్నారై'లు అయ్యారు. బాగా స్థిరపడ్డారు. రూపాయికీ, డాలర్‌కీ కొదవలేకుండా ఉన్నారు.

మరి ఆనాటి అగ్రహారం పెద్దలూ, అక్కడి గిలకబావులూ ఏమయ్యాయి, అంటారా?

వాటిని కాలం కబళించేసింది. జ్ఞాపకాలుచేసి, వెదజల్లిందిలా. ❀



జంపతి & శ్రీ అట్లూరి

# తమిళ 'అగ్ర' దర్శకుల పనైపోయిందా?



***1990ల్లో ప్రతి తమిళ సినిమా తెలుగులో విడుదలయ్యేది. మణిరత్నం, శంకర్‌లు అప్పుడు మొత్తం దక్షిణాది చిత్రసీమని శాసించేవాళ్లు. ఆ తర్వాత 2000లలో కూడా కొత్త తమిళ దర్శకుల రాకతో అదే పద్ధతి కొనసాగింది. అప్పట్లో తెలుగు దర్శకులకు తక్కువ వాల్యూ, క్రేజ్ ఉండేది. ఒక్క హిట్ కొట్టిన తమిళ దర్శకుడిని కూడా మనవాళ్లు చాలా గొప్పగా చూసే రోజులవి.***

***కె.ఎస్. రవికుమార్, పి వాసు, విక్రమన్, బాల, సెల్వ రాఘవన్, గౌతమ్ మీనన్, విష్ణువర్ధన్, లింగుస్వామి, హరి, సుందర్ సి- ఇలా చాలామంది దర్శకులకు 90ల్లో తెగ పాపులారిటీ ఉండేది. కానీ రాజమౌళి రాకతో మణిరత్నం, శంకర్‌ల హవాకి తెరపడింది. సుకుమార్, జక్కన్నతోపాటు, త్రివిక్రమ్, సందీప్‌రెడ్డి వంగా వంటి వారితో మొత్తం తెలుగు సినిమా స్వరూపమే మారిపోయింది.***

పాన్ ఇండియా సౌత్ డైరెక్టర్స్ ఐడియాలకు కాలం చెల్లింది. భారత సినీపరిశ్రమలో తమిళ దర్శకులంటే ఒకప్పుడు మంచి క్రేజ్ ఉండేది. ముఖ్యంగా శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనేలేదు. సామాజిక అంశాలను ప్రేరణగా తీసుకుని ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు తమిళంతోపాటు ఇతర భాషల్లోనూ

సూపర్‌హిట్ అయ్యాయి. ఇక ఏఆర్ మురుగదాస్ గురించి కూడా ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. *గజినీ*తో తెలుగు, తమిళ భాషల్లో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆయన బాలీవుడ్‌లో అమీర్‌ఖాన్‌తో అదే సినిమాని రీమేక్ చేసి అక్కడా హిట్టు కొట్టాడు. ఆ తర్వాత *తుపాకీ* మూవీతో ఆయన క్రేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. చిరంజీవితో *స్టాలిన్*, సూర్యతో *సెవెన్త్ సెన్స్* సినిమాలు యావరేజ్‌గా ఆడినా మురుగదాస్‌కు మంచి పేరు తీసు కొచ్చాయి. అయితే ఇదంతా పాత కథ. ఇప్పుడు తమిళ పెద్ద డైరెక్టర్ల పేరెత్తితేనే నిర్మాతలు పారిపోయే పరిస్థితి. ఇక హీరోల ఫ్యాన్స్ అయితే వీళ్లతో పనిచేస్తే ఊరుకోమంటూ డైరెక్ట్‌గా వార్నింగులు ఇచ్చే స్థితికి వచ్చారు.

ఈ ఏడాది సంక్రాంతి కానుకగా వచ్చిన *గేమ్ ఛేంజర్* సినీప్రియులనే కాదు మెగా ఫ్యాన్స్‌ని సైతం ఏ మాత్రం మెప్పించలేకపోయింది. రామ్‌చరణ్ నటించిన *ఆర్ఆర్ఆర్* మూవీ మంచి ఘనవిజయాన్ని అందు కోవడం, శంకర్ డైరెక్షన్‌లో చెర్రీ మొదటిసారి నటించడం, దిల్ రాజు దీనిని గ్రాండ్‌గా నిర్మించడంతో ఫ్యాన్స్ *గేమ్ ఛేంజర్* పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే అంతకుముందే శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన *ఇండియన్ 2* చూసి ప్రేక్షకులు జడుసుకున్నారు. ఆ టేకింగ్ చూసి అసలు ఆ పాత శంకర్... ఈ శంకర్ ఒక్కరేనా అంటూ సెటైర్లు వేశారు.

ఈ సినిమా ఫలితంతో చాలామందికి *గేమ్ ఛేంజర్* మీద కూడా అనుమానాలు వచ్చాయి. *ఇండియన్ 2* ఫలితంతో శంకర్‌లో మార్పు వచ్చి ఉంటుందిలే అను కున్నారు కొందరు. అయితే సినిమా రిలీజ్ అయ్యాక తాము శంకర్‌ని అనుమానించడంలో ఏమాత్రం తప్పు లేదని తెలుసుకున్నారు. ప్రేక్షకుల అనుమానాలు వంద శాతం నిజమయ్యాయి. ఆ టేకింగ్ గానీ, స్క్రీన్‌ప్లే గానీ, పాటలుగానీ ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేక పోయాయి. దీంతో చెర్రీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఫ్లాప్‌గా *గేమ్ ఛేంజర్* నిలిచింది. ఈ మూవీ రిజల్ట్‌తో ఫ్యూచర్‌లో శంకర్‌తో సినిమా చేయాలంటేనే హీరోలు, నిర్మాతలు భయపడే పరిస్థితి వచ్చింది.



ప్రస్తుతం ఈ దర్శకుడు *ఇండియన్ 3* ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టాడు. *ఇండియన్ 2* రిజల్ట్‌తో ఇక *ఇండియన్ 3* రాదనుకున్నారు చాలామంది. కానీ పార్ట్-2 చేస్తున్నప్పుడే, పార్ట్-3కి సంబంధించి దాదాపు 70 శాతం షూటింగ్ పూర్తిచేశాడు శంకర్. ఇక మిగిలింది 30 శాతం మాత్రమే. దాన్ని కూడా పూర్తిచేసి, *ఇండియన్ 3*ని రిలీజ్ చేయాలనుకుంటు న్నారు. కనీసం ఈ సినిమా అయినా సక్సెస్ అయితే శంకర్ కెరీర్ మరికొన్ని రోజులు కొనసాగుతుంది. లేదంటే అతడిక రిటైర్‌మెంట్ తీసు కున్నట్టే అనుకోవాలి.

ఇక శంకర్ తర్వాత తమిళ ఇండస్ట్రీకి ఆశా దీపంలా కనిపించిన మురుగదాస్ కూడా ఒక్కసారిగా డౌన్‌ఫాల్ అయిపోయారు. మహేష్‌బాబుతో తీసిన *స్పైడర్* డిజాస్టర్ అవ్వడంతోపాటు మురుగదాస్ కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపించింది. అసలు ఈ కథని మహేష్ ఎలా ఓకే చేశాడని అభిమానులు కూడా ఆయనపై మండిపడ్డారు. ఇప్పటికీ *స్పైడర్* గురించి తలుచుకుంటే ప్రిన్స్ ఫ్యాన్స్ ఉలిక్కిపడుతుంటారు. ఆ తర్వాత విజయ్‌తో *సర్కార్*, రజినీతో *దర్బార్* సినిమాలు ఏమాత్రం మెప్పించ లేకపోయాయి. దీంతో తమిళ, తెలుగు హీరోలు ఆయన కనిపిస్తేనే మొహం చాటేసే పరిస్థితి వచ్చింది. ఇక లాభం లేదనుకుని బాలీవుడ్‌పై కన్నేసిన మురుగదాస్, సల్మాన్ ఖాన్‌ని పట్టుకుని కథ వినిపించాడు. సల్మాన్ ఏ మూడ్‌లో ఉన్నాడో కానీ వెంటనే ఓకే చెప్పేయడం, *సికిందర్* పేరుతో సినిమా వచ్చేయడం చకచకా జరిగిపోయాయి.

ఈమధ్య సల్మాన్ ఫామ్‌లో లేకపోవడంతో ఈ మూవీతో కచ్చితంగా హిట్టు కొడతాడని ఫ్యాన్స్ అను కున్నారు. దీనికితోడు నేషనల్ క్రష్ రష్మిక కథానాయిక కావడంతో వారి అంచనాలు మరింత పెరిగాయి. అయితే

రంజాన్ సందర్భంగా విడుదలైన సికిందర్, బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచింది. అసలు రిలీజ్‌కి ముందే పెద్దగా హైప్ లేకపోగా... విడుదలయ్యాక పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. కలెక్షన్ల సంగతి దేవుడెరుగు... అసలు ఇలాంటి మూస కథ ఎలా ఒప్పు కున్నావంటూ సల్మాన్‌ని తిడుతున్నారు ఫ్యాన్స్. ఇక మురుగదాస్ వాళ్లకి కనిపిస్తే కొట్టేంత కోపంతో ఉన్నారు.

మురుగదాస్ కెరీర్‌లో ఇప్పటివరకు బిగ్గెస్ట్ డిజాస్టర్ అంటే స్పైడర్ అని చెప్పుకునేవారు. ఇప్పుడు దాన్ని సికిందర్ రీ ప్లేస్ చేసిందంటున్నారు క్రిటిక్స్. ఈ సినిమాకు సల్మాన్‌ఖాన్‌కు అటుఇటుగా 120 కోట్ల రూపాయల పారితోషికం ఇచ్చారు. కనీసం ఆ డబ్బులు కూడా వెనక్కు రాలేదు. అంత పెద్ద ఫ్లాప్ అయింది సికిందర్. దీంతో మురుగదాస్‌కు కోలీవుడ్, టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో కూడా ద్వారాలు మూసుకుపోయి నట్టయింది. దేశవ్యాప్తంగా తమిళ సినిమా పేరు మారు మోగేలా చేసిన మురుగదాస్ ఇలా ఫేడ్ అవుడ్ అయి పోవడం అతడి ఫ్యాన్స్‌ను ఆవేదనకు గురిచేస్తోంది.

ప్రస్తుతం మురుగదాస్, శివకార్తికేయన్‌తో మదరాసి అనే సినిమా చేస్తున్నాడు. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. శివకార్తికేయన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లో ఉన్నాడు. అతడు నటించిన అమరన్ సినిమా తెలుగు, తమిళభాషల్లో పెద్ద హిట్టయింది. కోలీవుడ్‌లో అయితే టాప్-3 హీరోల సరసన చేరిపోయాడు శివ కార్తికేయన్. ఈ ఫామ్ కలిసొచ్చి మదరాసి హిట్టయితే ఓకే. మురుగదాస్ కెరీర్ మరికొన్నాళ్లు కొనసాగుతుంది. లేదంటే అతడు వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోవడం బెటర్.

మురుగదాస్, శంకర్‌తో పోలిస్తే మణిరత్నం పరిస్థితి ఉన్నంతలో బెటర్. అతడికి ఇంకా కొంచెం క్రేజ్ ఉంది. దీనికి కారణం పొన్నియన్ సెల్వన్ ఫ్రాంచైజీ. ఆ సినిమా తెలుగు, హిందీ భాషల్లో డిజాస్టర్ అయినా తమిళ జనాల్ని ఆకట్టుకుంది. పైగా టేకింగ్ పరంగా మణిరత్నం ఎప్పటికప్పుడు అప్ డేట్ అవు తున్నాడు. అది అతడికి కలిసొచ్చింది. అందుకే ఇంకా అతడితో నటించేందుకు హీరోలు ఆసక్తి చూపిస్తున్నారు. మణిరత్నం అంటే దిగ్గజ దర్శకుడు. చాలామంది దర్శకు లకు ఫ్యాన్స్ ఉంటారు. కానీ మణిరత్నంకు మాత్రం భక్తులుంటారు. అతడిదంతా వేరే లెవెల్. మణిరత్నం తీసిన ఓ సినిమా ఫ్లాప్ అయినా అందులో ఓ రసానుభూతి కనిపిస్తుం దంటారు అతడి ఫ్యాన్స్. ఇక హిట్ సినిమాల సంగతి చెప్పనక్కర్లేదు.



80ల్లో అతడు తీసిన నాయకుడు సినిమా చూసి జనం పిచ్చెక్కిపోయారు. ఇక నాగార్జునతో తీసిన *గీతాంజలి* సినిమా అయితే కల్ట్ స్టేటస్ అందుకుంది. ఇప్పటికీ నాగార్జున ప్రత్యేకంగా చెప్పుకునే సినిమా అది మాత్రమే. దళపతి, *రోజా, బొంబాయి* సినిమాలైతే మాస్టర్ పీస్‌లు. ఆ సినిమాల్ని పొగుడుతూ, విశ్లేషించు కుంటూ ఇప్పటికీ గంటల సమయం గడిపేస్తుంటారు మూవీ ప్రేమికులు. షారూక్‌తో దిల్ సే, మాధవన్-సిద్దార్థ్‌తో యువ, అభిషేక్‌బచ్చన్‌తో *గురు*... ఇలా బాక్సాఫీస్ రిజల్ట్‌తో సంబంధం లేకుండా విమర్శకులు మెచ్చే సినిమాలు తీస్తూ తనకుతానే సాటి అనిపించుకున్నారు మణిరత్నం. అయితే గడిచిన పుష్కర కాలంగా ఆయన హవా

తగ్గింది. ఆయన సినిమాలు మసకబారాయి. విక్రమ్‌తో తీసిన రావణ్ సినిమా పెద్దగా మెప్పించ లేకపోయింది.

ఆ తర్వాత వచ్చిన కడల్, చెలియా పూర్తిగా నిరాశపరిచాయి. అయితే మధ్యలో వచ్చిన *ఓకే బంగారం* సినిమా మణిరత్నం ఇంకా ఫేడవుట్ అవ్వలేదని నిరూపించింది. ఆ తర్వాత తన కలల ప్రాజెక్టు పొన్నియన్ సెల్వన్‌ను మొదలుపెట్టాడు మణి. అప్పటికే *బాహుబలి* పెద్ద హిట్టవ్వడంతో, ఆ స్ఫూర్తితో తను కూడా పొన్నియన్ సెల్వన్‌ను రెండు భాగాలుగా తీశాడు. మొదటిభాగం తమిళ్‌లో మాత్రమే హిట్టయింది. తెలుగులో డిజాస్టర్ అయింది, ఒక్కరోజు కూడా ఆడలేదు. రెండో భాగంది కూడా అదే పరిస్థితి. తమిళ ప్రేక్షకులు మాత్రమే ఆదరించారు. అలా ప్రస్తుతం కోలీవుడ్‌కే పరిమితమైంది మణిరత్నం క్రేజ్. ఇప్పుడీ దర్శకుడు కమల్‌హాసన్‌తో *థగ్ లైఫ్* అనే సినిమా చేస్తున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత నాయకుడు లాంటి కల్ట్ క్లాసిక్ తర్వాత వీళ్లిద్దరూ కలిసి చేస్తున్న ప్రాజెక్టు ఇది. ఈ మూవీతో పాన్ ఇండియా లెవెల్లో మరోసారి చక్రం తిప్పాలని మణిరత్నం భావిస్తున్నాడు. ఇప్పటికే దాదాపు కెరీర్ చరమాంకానికి వచ్చిన మణిరత్నం, ఈ సినిమాపైనే తన ఆశలన్నీ పెట్టుకున్నాడు.





మణిరత్నం, మురుగదాస్ అంత కాకపోయినా సెల్వరాఘవన్, గౌతమ్ మీనన్ కూడా ఉన్నంతలో సౌత్‌ను ఓ ఊపు ఊపారు. సెల్వరాఘవన్ తీసిన *7/జి బృందావన్ కాలనీ* సినిమా అయితే అతడికి లెక్కలేనంత మంది అభిమానుల్ని తెచ్చిపెట్టింది. ఇక కార్తీతో తీసిన *యుగానికొక్కడు* సినిమా అయితే సెల్వాను తీసుకెళ్లి ఎక్కడో కూర్చోబెట్టింది. మధ్యలో వచ్చిన ఆడవాళ్లకు మాటలకు అర్థాలే వేరులే సినిమా అయితే సెల్వ రాఘవన్‌ను తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గర చేసింది. ఇలా మంచి విజయాలిచ్చిన సెల్వ, ఆ తర్వాత తన స్థాయిని నిలబెట్టుకోలేక పోయాడు. కొన్ని మంచి ప్రయత్నాలు-ప్రయోగాలు చేసినప్పటికీ ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు.

మరీ ముఖ్యంగా సూర్యతో చేసిన ఎన్జీకే, ధనుష్‌తో చేసిన నేనే వస్తున్నా సినిమాల తర్వాత సెల్వరాఘవన్ క్రేజ్ పూర్తిగా పడిపోయింది. దీంతో తనకు సూపర్ సక్సెస్ తెచ్చిపెట్టిన *7/జి బృందావన్ కాలనీ*కి సీక్వెల్ తీసే పనిలో పడ్డాడు సెల్వ. ఈ సినిమా సక్సెస్ అయితే మణిరత్నం టైపులోనే అతడి క్రేజ్ మరికొన్నాళ్లు కొన సాగుతుంది. ఇప్పటికే అతడి కెరీర్‌లో మూడేళ్లు గ్యాప్ వచ్చేసింది. ఈసారి ఆ గ్యాప్ మరింత పెరుగుతుంది.

మరో దర్శకుడు గౌతమ్‌మీనన్ అయితే ఏకంగా సినిమాలు తగ్గించేశాడు. నటుడిగా మారిపోయాడు. దీనికి కూడా ఓ కారణం ఉంది. విక్రమ్‌తో ధ్రువ నక్షత్రం అనే సినిమా చేశాడు గౌతమ్‌మీనన్. ఆ సినిమాకు నిర్మాత




కూడా ఇతడే. సినిమా ఫస్ట్ కాపీ సిద్ధంగా ఉంది. కానీ తీవ్రమైన ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయాడు. ఆ సినిమా ఆర్థిక లావా దేవీలు క్లియర్ అయితే తప్ప గౌతమ్‌మీనన్ ముందుకెళ్లే పరిస్థితి లేదు. అందుకే మరోసారి మెగాఫోన్ పట్టుకోకుండా, ముఖానికి రంగేసుకున్నాడు. ధృవనక్షత్రం సినిమా దర్శకుడిగా అతడి కెరీర్‌ను డిసైడ్ చేయబోతోంది. ఈ సినిమా హిట్టయితే ఓకే. లేదంటే అతడికి నటుడిగానే కొనసాగే అవకాశం ఉంది. గతంలో ఘర్షణ, ఏమాయ చేశావె లాంటి బిగ్గెస్ట్ హిట్స్ ఇచ్చాడు గౌతమ్‌మీనన్.



ఇలా చెప్పుకుంటూపోతే, కోలీవుడ్ నుంచి చాలా మంది స్టార్ డైరక్టర్లు కనిపిస్తారు. కెఎస్ రవికుమార్ ఒకప్పుడు జనాల్ని ఉర్రూత లూగించే సినిమాలు చేశారు. పి.వాసు అద్భుతమైన చంద్రముఖిని అందించారు. విక్రమన్, బాల, విష్ణువర్థన్, లింగుస్వామి, హరి లాంటి దర్శకులు ఎన్నో కమర్షియల్ బ్లాక్ బస్టర్స్ ఇచ్చారు. ఇప్పుడు వీళ్లంతా తమ కెరీర్‌లో చివరి దశలో ఉన్నారు. వీళ్ల సినిమాలు ఇప్పటి తరం ప్రేక్షకులకు నచ్చుడం లేదు. ఇప్పుడంతా లోకేష్ కనగరాజ్, నెల్సన్, అట్లీ కాలం నడుస్తోంది. చూస్తుంటే, కోలీవుడ్ నుంచి ఒకప్పటి తమిళ అగ్ర దర్శకుల పనైపోయినట్టే కనిపిస్తోంది.



# IFFCO Kisan Special Economic Zone at Nellore in Andhra Pradesh

A golden opportunity for Investors and Entrepreneurs to setup a Service / Manufacturing facilities in an Industrial Park with Plug and Play Facilities

- ❖ Spread over 2,776.23 Acres [about 1,125 Hectares (Ha)].
- ❖ Placed at a strategically suitable, logistically convenient location in South India.




- ❖ Special focus on Agriculture / Food related industries apart from all other categories of Industries.
- ❖ Availability of small as well as large parcels of land.
- ❖ Ready and assured availability of Land, Power, Water, Office Space, in a secure environment with 27 km Boundary Wall.
- ❖ Attractive incentives from Govt. of A.P and Government of India.
- ❖ About IFFCO Kisan SEZ (IKSEZ):
  - o A wholly owned subsidiary of globally reputed 'Indian Farmers Fertiliser Cooperative Limited (IFFCO) which is promoted by about 36000 cooperative societies.
  - o IFFCO is a globally acclaimed cooperative and largest Producer & Supplier of Fertilisers in India and well known for innovative initiatives including Nano-Fertilisers.
  - o IKSEZ is an innovative diversification to promote industries, economic growth, employment and development.

## Logistical Advantage of IKSEZ

**Air**

- ➢ Chennai - 190 km (3.5 Hrs by Road)
- ➢ Tirupati - 140 km (2.5 Hrs by Road)
- ➢ Vijayawada - 250 km (4.0 Hrs by Road)
- ➢ Upcoming Airport of Nellore coming up very close to site

**Sea**

- ➢ Krishnapatnam Port - 50 km
- ➢ Chennai Port - 200 km

**Road**:

- ➢ Six lane major National Highway (NH-16) connecting Chennai to Kolkata passes through the site – NH frontage of 8.2 km.

**Rail**:

- ➢ Grand Trunk (Chennai to Kolkata) twin lines adjacent to site.



Office Building




Pump House at Kanigiri Reservoir



Pumps for 10 MGD Water Supply





Boundary Wall



Conference Room

**Contact Email: ceooffice@iffcosez.in, Mobile: +91 9652993599**
**Address: IFFCO Kisan SEZ Limited, Racharlapadu, Kodavalur Mandal, SPSR**

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**